


PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక

సంపుటి : 05 సంచిక : 134 పేజీలు : 8

గురువారం 23-10-2025 వెల : 5/-

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD




## కేటీఆర్, హరీష్ రావులతో కేసీఆర్ కీలక భేటీ



### -జూబ్లీహిల్స్ ఎన్నికపై చర్చ

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను ప్రతిపక్ష బీఆర్ఎస్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. సిట్టింగ్ స్థానాన్ని నిలుపుకుని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఇదే ఫలితాన్ని కోరుకుంటున్నారని నిరూపించాలని భారత రాష్ట్ర సమితి భావిస్తోంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేతలు ఎర్రవెల్లి ఫాంహౌస్ లో సమావేశం అయ్యారు. కేసీఆర్ పిలుపుతో కేటీఆర్, హరీష్ రావు ఎర్రవల్లి ఫాం హౌస్ కు వెళ్లి భేటీ అయ్యారు. జూబ్లీ హిల్స్ బై ఎలక్షన్ లో రోడ్ షో లు, ప్రచార వ్యూహం పై డిస్కషన్ చేసినట్లుగా తెలుస్తోంది. రాష్ట్రంలో తాజా రాజకీయ అంశాలు, వాటిని తమకు అనుకూల ప్రచారంతో దూసుకెళ్లాలని బీఆర్ఎస్ అగ్రనేతలు చర్చించినట్లు సమాచారం. మరోవైపు పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల

మిగతా 2లో

## ఇకపై సమ్మెలు బంద్



### –జెన్‌కో, ట్రాన్స్‌కో ఉద్యోగులకు ప్రభుత్వం ఆదేశాలు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలోని విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ సంస్థలు జెన్‌కో, టాన్స్‌కోలో రానున్న ఆరు నెలలపాటు సమ్మెలను నిషేధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ట్రాన్స్‌కోకు చెందిన మూడు డిస్ట్రిబ్యూషన్ సంస్థల్లో, జెన్కోలోని ఉద్యోగులు ఎలాంటి సమ్మెకు దిగకూడదని ఆదేశాలు ఇచ్చింది. ఈ ఉత్తర్వులు నవంబర్ 10 నుంచి అమల్లోకి రానున్నట్లు తెలిపింది. ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేసింది. విద్యుత్ సరఫరా అనేది అత్యవసర సేవ కాబట్టి సమ్మెల వల్ల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలగకుండా ఈ చర్యలు తీసుకుంటున్నారు. ఈ ఏడాది మే 10 నుంచి నవంబర్ 9

మిగతా 2లో

# ఎట్టి పరిస్థితుల్లోనూ
# పూర్తి కావాల్సిందే

- ఉస్మానియా నూతన ఆసుపత్రి భవనానికి డెడ్ లైన్
-భవన నిర్మాణ పనుల పురోగతిపై ముఖ్యమంత్రి సమీక్ష
-రెండేళ్లలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం
–నిర్మాణ పనులు వేగవంతం చేయడం కోసం సమన్వయ కమిటీని ఏర్పాటు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోన్న ఉస్మానియా ఆసుపత్రి కొత్త భవన సముదాయ నిర్మాణంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. దీన్ని రెండు సంవత్సరాల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. అవసరాలకు తగినట్లు అధునాతన వైద్య పరికరాలను సమకూర్చుకోవాలని, ఇందుకు సంబంధించి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. అధునాతన పరికరాల ఏర్పాటుకు తగినట్లు గదులు, ల్యాబ్‌లు, ఇతర నిర్మాణాలు ఉండాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. ఆసుపత్రి నిర్మాణ పనులతో పాటు స్థానికులకు ఇబ్బంది లేకుండా చుట్టూ రోడ్ల నిర్మాణం చేపట్టాలని రేవంత్ రెడ్డి సూచించారు. ఆసుపత్రి నిర్మాణ పనుల వేగవంతానికి వైద్య ఆరోగ్యం, ఆర్ అండ్

మిగతా 2లో



## శబరిమల స్వామిని దర్శించుకున్న ద్రౌపది ముర్ము

### -కేరళ పర్యటనలో రాష్ట్రపతి ముర్ముకు తప్పిన ప్రమాదం

శబరిమల (ప్రశ్న న్యూస్)రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కేరళలోని ప్రముఖ శబరిమల ఆలయాన్ని దర్శించుకున్నారు. బుధవారం (అక్టోబర్ 22) ఉదయం 11:50 గంటలకు సన్నిధానంలో అయ్యప్ప స్వామికి రాష్ట్రపతి ముర్ము ప్రార్థనలు చేశారు. 1970లలో డాలీలో మాజీ రాష్ట్రపతి వి.వి. గిరి శబరిమల అయ్యప్పస్వామిని దర్శించుకున్నారు. ఆయన తరువాత శబరిమల ఈ మందిరాన్ని సందర్శించిన రెండవ భారత రాష్ట్రపతిగా ముర్ము నిలిచారు. పతనంతిట్టలోని ప్రమద స్టేడియంలో ఉదయం ల్యాండింగ్ సమయంలో హెలిప్యాడ్ కుంగిపోయింది. అయితే, హెలికాప్టర్ ల్యాండ్ అయిన సమయంలో దాని టైర్లు ఒకవైపు బురదలో పూర్తిగా దిగబడిపోయాయి. దీంతో అక్కడ ఉన్న భద్రతా సిబ్బంది వెంటనే అప్రమత్తమయ్యారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సహాయంతో హెలికాప్టర్‌ను అతి కష్టం మీద బురద నుంచి బయటకు నెట్టి సురక్షిత ప్రదేశానికి చేర్చారు. అదృష్టవశాత్తూ రాష్ట్రపతి ముర్ముకు ఏం కాలేదని అధికారులు తెలిపారు. బుధవారం ఉదయం 11 గంటలకు ప్రత్యేక కాన్వాయ్‌లో పంబకు చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, పంపా నదిలో పాదాలు కడుక్కుని, గణపతి మందిరంతో పాటు అక్కడి దేవాలయాలను సందర్శించారు.



## నీరజ్ చోప్రాకు సైన్యంలో లెఫ్టినెంట్ కల్నల్ హోదా

-రాజ్‌నాథ్ సింగ్ చేతుల మీదుగా లాంఛనాల ప్రదానం

2లో

## ఏపీకి పెట్టుబడులే లక్ష్యంగా తొలిరోజు భేటీలు




- ప్రపంచస్థాయి గ్రంథాలయానికి శోభా గ్రూప్ రూ.100 కోట్లు
-తొలిరోజు భారత రాయబారులు, పారిశ్రామికవేత్తలతో భేటీ
-అమరావతి అభివృద్ధికి దుబాయ్ సంస్థ శోభా రియాల్టీ భారీ విరాళం
-రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని శోభా గ్రూప్‌కు ముఖ్యమంత్రి ఆహ్వానం
-అమరావతిని అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దుతామని చంద్రబాబు వెల్లడి

2



2

## నామినేషన్ స్క్రూటినీ వేళ సునీతపై సంచలన ఫిర్యాదు

-తెరపైకి మాగంటి గోపీనాథ్ మొదటి భార్య కుమారుడు
-సునీత నామినేషన్ తిరస్కరించాలని ఫిర్యాదు

## ఆమరణదీక్షకు సిద్ధమైన వైఎస్ షర్మిల

చంద్రబాబుకు అల్టిమేటం



2లో

## అల్పపడీనం ప్రభావంతో ఏపీలో భారీ వర్షాలు

–పలు ప్రాంతాలకు ఫ్లాష్ ఫ్లడ్ అలర్ట్



2లో

## తెలంగాణ ట్రాన్స్‌పోర్ట్ చెక్‌పోస్టుల మూసివేత

–అవినీతి ఆరోపణలే కారణం



2లో

## హైదరాబాద్ శివార్లలో కాల్పుల కలకలం

గోరక్షకుడిపై ఇబ్రహీం అనే వ్యక్తి కాల్పులు



2

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
గురువారం 23 అక్టోబర్2025

# ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి కావాల్సిందే

బీ, విద్యుత్, పోలీస్ మంత్రిత్వ శాఖతో పాటు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో వెంటనే ఓ సమన్వయ కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కమిటీ క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ప్రతి 10 రోజులకోకసారి సమావేశమై ఏవైనా సమస్యలుంటే పరిష్కరించుకుంటూ పనులు వేగంగా జరిగేలా చూడాల్సి ఉంటుందని అన్నారు. ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం పూర్తయ్యాక అక్కడి బందోబస్తు, ట్రాఫిక్ విధుల నిర్వహణకు సంబంధించి ముందుస్తుగానే తగిన ప్రణాళికలు రూపొందించాలని స్పష్టం చేశారు. ఆసుపత్రికి వివిధ రహదారులను అనుసంధానించే ప్రణాళికలు ఇప్పటి నుంచే రూపొందించాలని ఆర్ అండ్ బీ అధికారులకు సూచించారు. హైదరాబాద్‌తో పాటు వివిధ జిల్లాల్లో నిర్మాణంలో ఉన్న ఆసుపత్రులు, మెడికల్ కళాశాలల నిర్మాణానికి సంబంధించి ప్రతి నిర్మాణానికి ఒక అధికారిని ప్రత్యేకంగా నియమించాలని సూచించారు. నిర్మాణాలపై 24 గంటల పాటు పర్యవేక్షించేలా ఆ అధికారికి పూర్తిస్థాయి బాధ్యతలను అప్పగించాలని చెప్పారు. వచ్చే జూన్ నాటికి నిర్మాణాల్నీ కూడా పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వీ శేషాద్రి, శ్రీనివాస్ రాజు, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, పోలీస్ డైరెక్టర్ జనరల్ బీ శివధర్ రెడ్డి, సీనియర్ అధికారులు వికాస్ రాజ్, క్రిస్టియానా చొంగ్తు, ఇలంబర్తి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన, తెలంగాణ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ ముషారఫ్ అలీ ఫారూఖీ ఇందులో పాల్గొన్నారు.

# ఏపీకి పెట్టుబడులే లక్ష్యంగా తొలిరోజు భేటీలు

అమరావతి (ప్రశ్న న్యూస్)ఏపీ రాజధాని అమరావతి నిర్మాణానికి భారీ ఊతం లభించింది. దుబాయ్‌కు చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ దిగ్గజం శోభా రియాల్టీ గ్రూప్, అమరావతిలో ప్రపంచ స్థాయి గ్రంథాలయం (లైబ్రరీ) నిర్మాణానికి రూ.100 కోట్ల భారీ విరాళాన్ని ప్రకటించింది. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో సీఎం చంద్రబాబు చేపట్టిన దుబాయ్ పర్యటనలో ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. దుబాయ్‌లో శోభా రియాల్టీ గ్రూప్ ఛైర్మన్ రవి మేనన్‌తో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రవి మేనన్ మాట్లాడుతూ అమరావతిలో గ్లోబల్ ప్రమాణాలతో ఒక స్టేట్ లైబ్రరీని ఏర్పాటు చేసేందుకు తమ సంస్థ తరఫున ఈ విరాళాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. శోభా గ్రూప్ తీసుకున్న ఈ నిర్ణయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. అమరావతిని ప్రపంచంలోని ఉత్తమ నగరాల్లో ఒకటిగా తీర్చిదిద్దాలన్న తన ఆశయానికి ఈ విరాళం ఎంతగానో దోహదపడుతుందని ఆయన అన్నారు.
ఈ సందర్భంగా ఏపీలో పెట్టుబడులకు గల అపార అవకాశాలను చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో జరుగుతున్న నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించేందుకు ఏపీకి రావాలని రవి మేనన్‌ను ఆయన ఆహ్వానించారు.
అమరావతిని ప్రపంచ స్థాయి మౌలిక వసతులతో అభివృద్ధి చేస్తున్నామని, గ్రీన్ ఎనర్జీ హబ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. అమరావతిలోని క్వాంటమ్ వ్యాలీ, విశాఖపట్నంలోని గూగుల్ డేటా సెంటర్ వంటి ప్రాజెక్టులు ఇప్పటికే పురోగతిలో ఉన్నాయని ముఖ్యమంత్రి వివరించారు. అమరావతి, విశాఖపట్నం, తిరుపతి వంటి నగరాల్లో రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని చంద్రబాబు పేర్కొన్నారు. ఇండస్ట్రియల్ కారిడార్లు, పోర్టు ఆధారిత అభివృద్ధి జోన్లలో టౌన్‌షిప్‌లు, లగ్జరీ హోటళ్లు, ఐటీ పార్కులు, మాల్స్, కన్వెన్షన్ సెంటర్లు, ప్రీమియం హౌసింగ్ ప్రాజెక్టులు చేపట్టవచ్చని సూచించారు.
శోభా గ్రూప్ తమ ఆదాయంలో 50 శాతం సామాజిక సేవా కార్యక్రమాలకు కేటాయించడాన్ని చంద్రబాబు ప్రశంసించారు. రాష్ట్ర ప్రభుత్వం పీ4 నమూనాతో "జీరో పావర్టీ మిషన్" అమలు చేస్తున్నట్లు తెలిపారు. తమ సంస్థ దుబాయ్, ఒమన్, బహ్రెయిన్, ఖతార్, బ్రూనై దేశాలతో పాటు భారతదేశంలోని 14 రాష్ట్రాల్లోని 27 నగరాల్లో ప్రాజెక్టులు నిర్వహిస్తోందని రవి మేనన్ ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌కు హాజరుకావాలని శోభా రియాల్టీ యాజమాన్యాన్ని చంద్రబాబు ప్రత్యేకంగా ఆహ్వానించారు.

# కేటీఆర్, హరీష్ రావులతో కేసీఆర్ కీలక భేటీ

అంశంపై ఎలా ముందుకెళ్లాలని సైతం కేటీఆర్, హరీష్ రావులతో కేసీఆర్ చర్చించే అవకాశం లేకపోలేదు. నేడు ఎర్రవల్లి ఫాంహౌస్‌లోనే జూబ్లీ హిల్స్ ఇన్చార్జ్ లతో కేసీఆర్ మీటింగ్ ఉంది. జూబ్లీహిల్స్ ప్రచార వ్యూహాలపై బీఆర్ఎస్ ఇన్చార్జిలకు కెసిఆర్ దిశా నిర్దేశం చేయనున్నారు.

**బీఆర్ఎస్ పార్టీ ప్లాన్ బి..**

ఎట్టి పరిస్థితుల్లోనూ జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో నెగ్గి, సిట్టింగ్ సీటు కాపాడుకోవాలని చూస్తున్న బీఆర్ఎస్ ప్లాన్ బీ తో రెడీగా ఉంది. మాగంటి సునీతతో పాటు దివంగత నేత పీజేఆర్ తనయుడు పి. విష్ణువర్ధన్ రెడ్డితో సైతం నామినేషన్ వేయించింది. ఒకవేళ సునీత దాఖలు చేసిన నామినేషన్లు రిజెక్ట్ అయితే విష్ణువర్ధన్ రెడ్డిని తమ అభ్యర్థిగా గెలిపించుకోవాలని సైతం ప్లాన్ చేశారు. గతంలో ఎన్నికల్లో పోటీ చేసిన అనుభవంతో పాటు తండ్రి పీజేఆర్ నియోజకవర్గానికి చేసిన పనులను వివరించనున్నారు. అమరావతి (ప్రశ్న న్యూస్) ఆస్ట్రేలియా - ఇండియా సీఈవో ఫోరం డైరెక్టర్ జోడి మెక్ కే తో ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సిడ్నీలో సమావేశమయ్యారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ కీలకమైన పెట్టుబడులకు గమ్యస్థానంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ ను ఆస్ట్రేలియా-ఇండియా సీఈవో ఫోరం స్టేట్ ఎంగేజ్ మెంట్ ఎజెండాలో చేర్చాలని కోరారు. ఏపీఈడీబీ, సీఐఐ, బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రేలియా సంయుక్తంగా నిర్వహించే ఆస్ట్రేలియా-ఏపీ సీఈవో రౌండ్ టేబుల్ సమావేశానికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ లోని ప్రధాన ప్రాజెక్టుల్లో (ఎనర్జీ, ఓడరేవులు, లాజిస్టిక్స్, డిజిటల్ రంగాల్లో) భాగస్వామ్యం వహించేలా ప్రముఖ ఆస్ట్రేలియన్ సీఈవోలకు ఏపీ ప్రత్యేకతలను తెలియజేయాలని అన్నారు. తదుపరి సీఈవోల ఫోరం సెషన్లో ఏపీ భాగస్వామ్యాన్ని అనుమతించాలని, ఆ సెషన్ లో ప్రాధాన్యత రంగాలు, పెట్టుబడికి సిద్ధంగా ఉన్న ప్రాజెక్టులను ప్రదర్శిస్తామని చెప్పారు. ఫోరం వాణిజ్య, పెట్టుబడుల ఎజెండాలో "ఇన్వెస్టింగ్ ఇన్ ఆంధ్రప్రదేశ్ %-% గేట్ వే ఈస్ట్ కోస్ట్ ఆఫ్ ఇండియా" అనే అంశంపై ఉమ్మడి నివేదికలకు అవకాశం కల్పించాలన్నారు. ఏపీలోని కృష్ణపట్నం, విశాఖపట్నం, అనంతపురం ఇండస్ట్రియల్ క్లస్టర్లలో ఆస్ట్రేలియన్ కంపెనీలు భాగస్వామ్యం వహించేలా సహకారం అందించాలని కోరారు. నవంబర్ 14,15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించే పార్టనర్ షిప్ సమ్మిట్ 2025కు ఫోరం నాయకత్వ బృందంతో కలసి హాజరుకావాలని మంత్రి లోకేష్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా మెక్ కే మాట్లాడుతూ ఆస్ట్రేలియా, భారత్ దేశాల మధ్య ఆర్థిక, వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేయడానికి 2012లో ఇరుదేశాల ప్రధానమంత్రుల నేతృత్వంలో ఫోరంను ప్రారంభించినట్లు చెప్పారు. ఇరుదేశాలకు చెందిన అగ్రశ్రేణి పారిశ్రామికవేత్తలు ఇందులో భాగస్వాములుగా ఉన్నట్లు తెలిపారు. ఇరుదేశాల నడుమ వాణిజ్యం, పెట్టుబడులు, విద్య, నైపుణ్యం, వలసలపై దృష్టిసారిస్తున్నామని అన్నారు. రెండు దేశాల మధ్య %వి%48.4 బిలియన్ల వాణిజ్య భాగస్వామ్యానికి మద్దతు ఇవ్వడంతోపాటు ద్వైపాక్షిక సహకారాన్ని పెంచడానికి విధానపరమైన మద్దతును అందిస్తున్నామని చెప్పారు. విధానపరమైన సహకారాన్ని సులభతరం చేసేందుకు సీఐఐతో కలసి పనిచేస్తున్నట్లు తెలిపారు.

# తెలంగాణ ట్రాన్స్‌పోర్ట్ చెక్‌పోస్టుల మూసివేత

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)తెలంగాణ రాష్ట్రంలో రవాణా శాఖ చెక్‌పోస్టుల విషయంలో ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ట్రాన్స్‌పోర్ట్ చెక్‌పోస్టులను తక్షణమే మూసివేయాలని రవాణా శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బుధవారం అక్టోబర్ 22న ఆదేశాలు వెలువడ్డాయి. గత ఆదివారం ఆంటీ కరప్షన్ బ్యూరో అధికారులు చెక్‌పోస్టులపై నిర్వహించిన మెరుపు దాడుల్లో భారీగా అవినీతి బయటపడింది.

**తక్షణం ట్రాన్స్ పోర్ట్ చెక్ పోస్టులను రద్దు చేస్తూ కమిషనర్ ఉత్తర్వులు**

ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, తక్షణమే చెక్‌పోస్టుల కార్యకలాపా లను నిలిపివేయాలి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని చెక్‌పోస్టులను మూసివేయడంతో పాటు, అక్కడి సిబ్బందిని ఇతర చోట్ల వినియోగించుకోవాలి. డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్లు (డీటీసీలు), జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధికారులు (డీటీవోలు) తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**వెంటనే మూసివేత నివేదికలను పంపాలని ఆదేశాలు**

చెక్‌పోస్టుల వద్ద ఉన్న బోర్డులు, బ్యారికేడ్లు, సిగ్నేజ్‌లను వెంటనే తొలగించాలి. ఇకపై అక్కడ ఎవరూ ఉండరాదు, సిబ్బందిని ఇతర శాఖలకు తరలించాలి. వాహనాల రాకపోకలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలి. ప్రజలకు అసౌకర్యం కలగకుండా తగిన ప్రకటనలు ఇవ్వాలి. చెక్‌పోస్టుల వద్ద ఉన్న రికార్డులు, పరికరాలు, ఫర్నిచర్‌ను సమీప డీటీవో కార్యాలయాలకు తరలించాలి. అన్ని ఆర్థిక, పరిపాలనా రికార్డులను సరిచూసి భద్రపరచాలి. మూసివేత ప్రక్రియపై సమగ్ర నివేదికను బుధవారం సాయంత్రం 5 గంటలలోపు సమర్పించాలి..అని ప్రభుత్వం ఉత్తర్వుల్లో ఆదేశిచిది.

**పెద్ద ఎత్తున అవినీతి కేంద్రాలుగా మారిన ట్రాన్స్ పోర్ట్ చెక్ పోస్టులు**

ఈ నిర్ణయం వెనుక ప్రధాన కారణం అవినీతి ఆరోపణలు. గత ఆదివారం సంగారెడ్డి, కామారెడ్డి, కొమరం భీం, భద్రాద్రి కొత్తగూడెం, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల్లోని చెక్‌పోస్టులపై ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో భారీగా అక్రమ వసూళ్లు, అవినీతి బయటపడ్డాయి. ఇంతకుముందు ఆగస్టు 28న ప్రభుత్వం చెక్‌పోస్టులను ఎత్తివేస్తూ జీవో జారీ చేసినప్పటికీ, కొన్ని చోట్ల అవి ఇంకా కొనసాగుతున్నాయని ఏసీబీ దాడులు రుజువు చేశాయి. ఇంతకుముందు కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ సూచనల మేరకు జీఎస్టీ అమలు తర్వాత చెక్‌పోస్టుల అవసరం లేదని ప్రభుత్వం గుర్తించింది

**ఇతర రాష్ట్రాల్లో ఇప్పటికే ఎత్తివేత**

ఈ మూసివేతతో రాష్ట్రంలోని 14 బార్డర్ చెక్‌పోస్టులు పూర్తిగా తొలగిస్తారు. తాత్కాలిక పర్మిట్లు, ట్యాక్స్ చెల్లింపులు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటాయి. వాహన్ సాఫ్ట్‌వేర్‌ను అప్‌గ్రేడ్ చేసి, స్వచ్ఛంద ట్యాక్స్ చెల్లింపులు, పర్మిట్ జారీలను సులభతరం చేస్తారు. బార్డర్ జిల్లాల్లో 6 నెలల పాటు మొబైల్ స్క్వాడ్లు నడుపుతారు. ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ (ఏఎన్‌పీఆర్) కెమెరాలతో ఈ-ఎన్‌ఫోర్స్‌మెంట్ సాఫ్ట్‌వేర్ అభివృద్ధి చేస్తారు.

# హైదరాబాద్ శివార్లలో కాల్పుల కలకలం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)హైదరాబాద్ శివారు ప్రాంతంలో కాల్పుల ఘటన కలకలం రేపింది. మేడ్చల్ జిల్లా, పోచారం పరిధిలో ఒక వ్యక్తిపై గుర్తు తెలియని దుండగుడు కాల్పులు జరిపి పరారయ్యాడు. ఈ ఘటనలో సోను సింగ్ (ప్రశాంత్ సింగ్) అనే వ్యక్తి గాయపడగా, అతడిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. బాధితుడు ప్రశాంత్ సింగ్ అని పోలీసులు గుర్తించారు. అతని గోరక్షక్‌గా తెలుస్తోంది. ఇబ్రహీం అనే వ్యక్తితో ప్రశాంత్ సింగ్‌కు వాగ్వాదం చోటు చేసుకుంది. ఆ వాగ్వాదం తీవ్ర స్థాయికి చేరడంతో ఇబ్రహీం తన వద్ద ఉన్న షార్ట్ గన్‌తో ప్రశాంత్‌పై కాల్పులు జరిపినట్లు సమాచారం. ప్రశాంత్ గాయపడటంతో చికిత్స నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. కాల్పులు జరిపిన అనంతరం ఇబ్రహీం పరారీలో ఉన్నాడు. పోచారం ఐటీ కారిడార్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా హైదరాబాద్ నగరంలో ఇటీవల నేరాలు పెరగడం ఆందోళన కలిగిస్తోంది. ఓ వైపు డ్రగ్స్ దందా సాగుతుండగా హత్యలు సైతం పెరిగిపోయాయి. గతంలో దోపిడీ దొంగలు గన్లతో బెదిరించి చందానగర్లో ఓ బంగారం దుకాణంలో చోరీ చేశారు. ఇటీవల మెట్రో స్టేషన్లో ఓ వ్యక్తి వద్ద బుల్లెట్ దొరకడం కలకలం రేపింది. తాజాగా పోచారంలో కాల్పులు చోటు చేసుకోవడంతో శాంతిభద్రతలపై ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా గన్ కల్చర్ పెరుగుతుండటంపై కలవర పడుతున్నారు.

# ఆమరణదీక్షకు సిద్దమైన వైఎస్ షర్మిల

అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆమరణ నిరాహారదీక్షకు సిద్దమయ్యారు. ప్రభుత్వం ఆరోగ్యశ్రీ (ఎన్టీఆర్ వైద్యసేవ) బిల్లుల్ని చెల్లించడంలో విఫలం కావడంతో ప్రైవేటు ఆస్పత్రులు సేవల్ని నిలిపేశాయి. ఈ నేపథ్యంలో ఆరోగ్య శ్రీ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ విజయవాడ ఆంధ్రరత్న భవన్ వద్ద వైఎస్ షర్మిల నిరసన తెలిపారు. వర్షంలో తడుస్తూ స్ట్రేచర్ పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఆరోగ్య శ్రీని అనారోగ్యశ్రీ గా మార్చారని షర్మిల ఆందోళన వ్యక్తం చేసారు. ఆరోగ్య శ్రీ పథకం పెట్టి వైఎస్సార్ దేవుడైతే, పథకాన్ని ఆపి చంద్రబాబు రాక్షసుడు అయ్యాడంటూ షర్మిల తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆరోగ్య శ్రీ పేరు ఏదైనా సరే పథకాన్ని కొనసాగించాలని కోరారు. నారావారి ఆరోగ్య సేవా అని పెట్టుకున్నా తమకు అభ్యంతరం లేదన్నారు. వెంటనే 2700 కోట్లు ఆస్పత్రులకు విడుదల చేయాలన్నారు. గతంలో వైసీపీ 2 వేల కోట్లు బకాయిలు పెట్టింది సరే మీ బుద్ధి ఎటుపోయిందని కూటమి సర్కార్ ను ప్రశ్నించారు.
ఆరోగ్య శ్రీ పథకాన్ని బంద్ పెట్టే కుట్ర జరుగుతుందని షర్మిల ఆరోపించారు. ఆరోగ్య శ్రీ పథకాన్ని కోమాలో నెట్టే ప్రయత్నం జరుగుతుందన్నారు. ఇదెక్కడి అన్యాయం అని ప్రశ్నించారు. వైఎస్ కి గొప్ప పేరు తెచ్చి పెట్టిన పథకం ఆరోగ్య శ్రీ అని, పాదయాత్ర చేసి ప్రజల కష్టాలు తెలుసుకొని పథకాన్ని రూపకల్పన చేశారన్నారు. కూటమి సర్కార్ వైఖరి చూస్తుంటే ఆరోగ్య శ్రీ కొనసాగించే పరిస్థితి లేదని, బిల్లులు చెల్లించలేదు అని గత 14 రోజులుగా ప్రైవేట్ ఆసుపత్రులు వైద్య సేవలను నిలిపి వేశారని షర్మిల తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రులు వైద్య సేవలు నిలిపి వేయడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబు సమాధానం చెప్పాలని షర్మిల కోరారు. ఆరోగ్య శ్రీ అందకుండా పడుతున్న బాధలకు సమాధానం ఎవరు చెప్తారని ప్రశ్నించారు. ఆరోగ్య శ్రీ తీసివేస్తే మళ్ళీ ఆస్తులు అమ్ముకొని ట్రీట్మెంట్ చేయించుకోవాలా అని ప్రశ్నించారు. లేకుంటే వైద్యం అందలేదు అని చనిపోవాలా అని అడిగారు. ఆరోగ్య భద్రత ఇవ్వని మీరు ముఖ్యమంత్రి పదవిలో ఎందుకు ఉన్నారని ప్రశ్నించారు. కూటమి పాలన 16 నెలల్లో 5900 కోట్ల మేర బిల్లులు పెట్టారని,ఇందులో 5200 కోట్లు మాత్రమే చెల్లించారన్నారు. ఇంకా 700 కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు ఆరోగ్య శ్రీ సేవలను వెంటనే పునరుద్ధరించకపోతే తాను ఆమరణ దీక్షకు దిగుతానని హెచ్చరించారు.

## అల్పపడీనం ప్రభావంతో ఏపీలో భారీ వర్షాలు

అమరావతి (ప్రశ్న న్యూస్)తమిళనాడు పై ఏర్పడిన అల్లపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. రెడ్ అలర్ట్ జారీ చేసిన ఆరు జిల్లాల్లో 204.5 మి.మీ. కంటే ఎక్కువ వర్షపాతం కురుస్తుందని అంచనా వేస్తున్నారు. 25 వ తేదీ వరకు మొత్తం కోస్తా, తూర్పు రాయలసీమలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని ఐఎండి ప్రకటించింది. ఎస్పీఎస్ఆర్ నెల్లూరు, ప్రకాశం, కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ అయింది. బుధవారం ఉదయం 8:30 నుంచి 10 గంటల వరకు మంచి వర్షాలు కురిసినట్లు రియల్‌టైమ్ డేటా తెలిపింది. బాపట్ల, కృష్ణ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలకు అరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ముఖ్యంగా ఉదయం, రాత్రి సమయాల్లో తీవ్ర వర్షాలు పడే అవకాశం ఉంది. విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో కూడా మంచి వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది గట్టి గాలులు, మెరుపులు, ఫ్లాష్ ఫ్లడ్స్ వచ్చే అవకాశం ఉంది.
అనంతపురం, శ్రీ సత్యసాయి, కుర్నూలు, నంద్యాల జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ అయింది. సాయంత్రం సమయాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, నిపుణులు ప్రకటించారు. వర్షాలు మధ్యస్థంగా ఉన్నప్పటికీ, 30-40 కి.మీ./గం గాలులు ఉంటాయని అంచనా వేస్తున్నారు. అరేబియా సముద్రం, బంగాళాఖాతాల్లో రెండు అల్ప పీడనాలు ఏర్పడ్డాయి. తమిళనాడు పై లోప్రెషర్ వ్యవస్థ తూర్పు దిశలో కదులుతూ, పుదుచ్చేరి, సౌత్ కోస్టల్ ఏపీ తీరాలకు ప్రభావం చూపుతోంది. ఈ వ్యవస్థల ప్రభావంతో తమిళనాడు, కేరళ, కర్ణాటకలో కూడా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఐఎండి ప్రకారం, అక్టోబర్ 26 వరకు భారీ వర్షాలు కొనసాగుతాయి. ఐఎండీ ట్రాపికల్ వెదర్ అవుట్‌లుక్ ప్రకారం, అక్టోబర్ 24-25 నుంచి బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. ఒడిశా, ఉత్తర ఆంధ్ర తీరాలు ప్రభావితం కావచ్చు. ఆంధ్రప్రదేశ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ హై అలర్ట్ ప్రకటించింది. జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ అధికారులు రిలీఫ్ క్యాంపులు, ఎవాక్యుయేషన్ ప్లాన్లు సిద్ధం చేశారు. మత్స్యకారులు వేటకు వెళ్లకూడదని ఐఎండీ హెచ్చరించింది.

## ఇకపై సమ్మెలు బంద్

వరకు పవర్ కార్పొరేషన్లలో సమ్మెలపై తెలంగాణ ప్రభుత్వం నిషేధం విధించిన సంగతి తెలిసిందే. తాజాగా మరో ఆరు నెలల పాటు నిషేధం విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. భారత్‌లో సమ్మె చేసే హక్కు అందరి కార్మికులకు ఉంది. అయితే ఇది ప్రాథమిక హక్కు కాదు. చట్టబద్ధమైన హక్కు. ఇండస్ట్రియల్ డిస్ప్యూట్స్ యాక్ట్, 1947తో పాటు పలు కార్మిక చట్టాల ప్రకారం కొన్ని రంగాల కంపెనీల్లో పరిమితులు, నిబంధనలకు లోబడి సమ్మెలు చేపట్టే హక్కు ఉంది.

**సమ్మె చేస్తే ఏమవుతుంది.?**

ఎప్పుడైనా అత్యవసర వస్తుసేవలు అందించే కంపెనీల్లో ఉత్పత్తి, సేవలు నిలిచిపోకుండా ఈ హక్కులపై పరిమితులు విధించే హక్కు ప్రభుత్వాలకు ఉంటుంది. తెలంగాణ ఎసెన్షియల్ సర్వీసెస్ మెయింటేనెన్స్ యాక్ట్, జాతీయ ఎస్మా కొన్ని నిబంధనలు రూపొందించాయి. దాని ప్రకారం, ఎసెన్షియల్ అని డిక్లేర్ చేసిన వస్తుసేవల కంపెనీల్లో సమ్మెలు చేయడంపై ప్రభుత్వం నిషేధం విధించొచ్చు. ఆరు నెలల వరకు ఈ పరిమితులు విధించే అవకాశం ఉంది. ఆదేశాలను అతిక్రమించి ఉద్యోగులు సమ్మెల్లో పాల్గొంటే, సమ్మెలను ప్రారంభిస్తే వారిపై జరిమానాలు విధించొచ్చు. వారిని సస్పెండ్ చేయొచ్చు. ఇక అతిక్రమణలు తీవ్రంగా ఉంటే జైలు శిక్ష కూడా విధించే అవకాశం ఉంది. సమ్మె చేయడం చట్టబద్ధమైన హక్కు కాబట్టి నిషేధం విధించిన సమయంలో అది ఇల్లీగల్ అవుతుంది. ఈ నిషేధం సమయంలో సమ్మె చేస్తే దాన్ని క్రిమినల్ నేరంగా పరిగణిస్తారు.

## నీరజ్ చోప్రాకు సైన్యంలో లెఫ్టినెంట్ కల్నల్ హోదా

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) భారత జావెలిన్ సంచలనం, రెండుసార్లు ఒలింపిక్ పతకాల విజేత నీరజ్ చోప్రా ఖాతాలో మరో అరుదైన గౌరవం చేరింది. ఆయనకు భారత ప్రాదేశిక సైన్యంలో (టెరిటోరియల్ ఆర్మీ) గౌరవ లెఫ్టినెంట్ కల్నల్ హోదాను ప్రదానం చేశారు. ఢిల్లీలోని సౌత్ బ్లాక్‌లో ఈరోజు జరిగిన ఓ కార్యక్రమంలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ లాంఛనాన్ని పూర్తి చేసి, నీరజ్ భుజంపై గౌరవ చిహ్నాలను అలంకరించారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ నీరజ్ చోప్రా పట్టుదల, దేశభక్తి, నిబద్ధతకు నిలువుటద్దం వంటి వారని కొనియాడారు. క్రీడారంగంలో ఆయన సాధించిన అద్భుత విజయాలు దేశానికి గర్వకారణమని, ఆయన క్రీడాకారులకు, సైనిక దళాలకు ఒకేలా స్ఫూర్తిగా నిలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, ఇతర ఉన్నతాధికారులు, నీరజ్ కుటుంబ సభ్యులు హాజరయ్యారు. నీరజ్ చోప్రా 2016 ఆగస్టు 26న రాజ్‌పుతానా రైఫిల్స్‌లో నాయబ్ సుబేదార్‌గా భారత సైన్యంలో చేరారు. అప్పటి నుంచి క్రీడల్లో రాణిస్తూనే దేశానికి సేవ చేస్తున్నారు. టోక్యో ఒలింపిక్స్‌లో స్వర్ణం సాధించి చరిత్ర సృష్టించిన ఆయన, 2024 పారిస్ ఒలింపిక్స్‌లో రజతం గెలుచుకున్నారు. ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్, ఆసియా క్రీడలు, కామన్వెల్త్ గేమ్స్‌లోనూ ఆయన స్వర్ణ పతకాలు సాధించారు. దేశానికి ఆయన అందించిన సేవలు, క్రీడల్లో సాధించిన విజయాలకు గుర్తింపుగా.. నీరజ్ చోప్రాకు ఈ గౌరవ హోదాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ ఏడాది ఏప్రిల్ 16నే ఆమోదించారు. దీనికి సంబంధించిన అధికారిక కార్యక్రమాన్ని ఈరోజు నిర్వహించారు. నీరజ్ చోప్రా ఇప్పటికే పద్మశ్రీ, మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న, అర్జున అవార్డులతో పాటు పరమ విశిష్ట సేవా పతకం, విశిష్ట సేవా పతకం వంటి సైనిక పురస్కారాలను కూడా అందుకున్నారు.

## నామినేషన్ స్క్రూటినీ వేళ సునీతపై సంచలన ఫిర్యాదు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) జూబ్లీహిల్స్ ఎన్నిక వేళ కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. పెద్ద సంఖ్యలో దాఖలైన నామినేషన్ల స్క్రూటినీ ప్రక్రియ కొనసాగుతోంది. అందులో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత పైన సంచలన ఫిర్యాదు వచ్చింది. మాగంటి గోపీనాథ్ వారసుడిని తానే అంటూ తారక్ ప్రద్యుమ్న తెర పైకి వచ్చారు. తన తల్లి మాలినీ దేవిని గోపీనాథ్ వివాహ చట్ట ప్రకారం పెళ్లి చేసుకున్నారని తెలంగాణ ఎన్నికల అధికారికి లేఖ రాసారు. సునీత ఎన్నికల అఫిడవిట్ లో చెబుతున్న వివరాల్లో నిజం లేదని ఫిర్యాదు చేసారు. ఇదే సమయంలో ఈసీ కీలక నిర్ణయం తీసుకుంది. బీఆర్ఎస్ సునీత పైన ఫిర్యాదులను ముందుగానే అంచనా వేసింది. దీంతో, పీజేఆర్ తనయుడు విష్ణు వర్ధన్ రెడ్డి తో మరో నామినేషన్ దాఖలు చేయించింది. ఇప్పుడు ఊహించినట్లుగానే సునీత పైన మాగంటి గోపీనాథ్ మొదటి భార్య కుమారుడు ప్రద్యుమ్న ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేశారు.సునీత మాగంటి భార్య కాదని ఆరోపించారు. అంతేకాకుండా సునీత నామినేషన్ రద్దు చేయాలని ఈసీకి ప్రద్యుమ్న వినతి చేశారు. ఈ మేరకు ఎన్నికల అధికారికి లేఖ రాసారు. మాగంటి ఎమ్మెల్యే అఫిడవిట్‌లో తన తల్లి మాలిని పేరు చూపించకుండా సునీత పేరు పెట్టారని.. తన తల్లి మాలినితో గోపీనాథ్‌కు విడాకులు కాలేదని ప్రద్యుమ్న తన ఫిర్యాదులో వివరించారు. మాగంటి గోపినాథ్‌తో సునీత లీవ్ ఇన్ రిలేషన్‌లో ఉన్నట్లు వెల్లడించారు. సునీత ఇచ్చిన ఫిర్యాదు పరిశీలించిన ఎన్నికల అధికారులు మాగంటి గోపీనాథ్‌కు సునీతా గోపినాథ్ రెండో భార్య అనే విషయాన్ని తేల్చాల్సిన బాధ్యత తమది కాదని స్పష్టం చేసారు. ఈ వ్యవహారం కోర్టులో తేల్చు కోవాల్సి ఉంటుందని సూచించారు. దీంతో మాగంటి సునీత నామినేషన్‌కు లైన్ క్లియర్ చేసారు. అదే సమయంలో సునీతకు మరింత సమాచారంతో డిక్లరేషన్ దాఖలు చేయాలని సూచించారు. అటు సునీత నామినేషన్ సమయంలో ఎలాంటి సమస్య వచ్చినా, పార్టీ అభ్యర్థిగా పోటీ చేసేలా విష్ణు వర్ధన్ రెడ్డితో నామినేషన్ దాఖలు చేయించారు. ఇప్పుడు సునీత నామినేషన్ ఆమోదం పొందటంతో ఉప సంహరణ సమయంలోనే విష్ణు తన నామినేషన్ విత్ డ్రా చేసుకోనున్నారు. ఇక, నేడు కేసీఆర్ పార్టీ నేతలతో జూబ్లీహిల్స్ ఎన్నికలో అమలు చేయాల్సిన వ్యూహాల పైన దిశా నిర్దేశం చేయనున్నారు.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
గురువారం 23 అక్టోబర్2025

## పంట పొలాలను సందర్శించిన శాస్త్రవేత్తలు..!



జూలూరుపాడు(ప్రశ్న న్యూస్) అక్టోబర్ 22: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండల పరి ధిలోని రామచంద్రపురం గ్రామంలో కొత్తగూడెం కృషి విజ్ఞాన్ కేంద్రం శాస్త్రవేత్తలు పత్తి, వరి పంటలను పరిశీలించారు. పంటలకు ఎండు తెగుళ్ల సోకినట్టు గుర్తించారు. అనంతరం గ్రామంలోని రైతులతో సమావేశమై పంటలకు సూకిన తెగుళ్ళను నివారించుటకు ఎకరానికి 400 గ్రాముల కాపర్ హైడ్రాక్సైడ్ తో పాటు స్టెప్టోమైసిన్ సల్ఫేట్ 60 గ్రాములు పంటలపై పిచికారి చేయాలని సూచించారు. పంటలపై యూరియా మోతాదు తగ్గించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ భరత్, శాస్త్రవేత్తలు శివ,హేమచందర్, మండల వ్యవసాయ అధికారి దీపక్ ఆనంద్, వ్యవసాయ విస్తరణాధికారి గౌస్ పాల్గొన్నారు.

## రాజన్న సేవలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సతీమణి అపర్ణ



వేములవాడ (ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడలోని శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి వారిని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సతీమణి అపర్ణ స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.దర్శనం అనంతరం కళ్యాణ మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం అందజేయగా ఆలయ ఈఓ ఎల్. రమాదేవి స్వామి అమ్మవార్ల వస్త్రాలు,లడ్డూ ప్రసాదాలను అందజేశారు.

## సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కాలేజీలో రాష్ట్ర స్థాయి ప్రాజెక్ట్ ఎక్స్పో



మేడ్చల్ (ప్రశ్న న్యూస్)మేడ్చల్ జిల్లా మైసమ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కాలేజీలో రాష్ట్ర స్థాయి ప్రాజెక్ట్ ఎక్స్పో 'ఆవిష్కార్'25' ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 439 జట్లు, 1300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని పలు ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులు తమ సృజనాత్మక ప్రాజెక్టులను ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ అనిల్ కుమార్ వుప్పాల, క్లౌడ్ ఆర్కిటెక్ట్, ఏడబ్ల్యూఎస్ కమ్యూనిటీ బిల్డర్ అండ్ అంబాసడర్ ప్రిన్సిపల్ నాగబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు విద్యార్థుల ప్రాజెక్టులను పరిశీలించి, సాంకేతిక ఆవిష్కరణలపై విలువైన సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ టి.వి. రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ టి. సరోజా రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ టి. ఆనురాగ్ రెడ్డి, ప్రిన్సిపల్ డా. ఎ. రామస్వామి రెడ్డి , కో-ఆర్డినేటర్లు డా. కె. ప్రసన్న కుమార్ , డా. బి. అర్చనా , పిఆర్వో రవి సుధాకర్ పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. ఉత్తమ ప్రాజెక్టులకు బహుమతులు ప్రదానం చేయగా, విద్యార్థుల ప్రతిభను అతిథులు ప్రశంసించారు. ఈ తరహా ప్రాజెక్ట్ ఎక్స్పోలు విద్యార్థుల్లో సృజనాత్మకతను, ఆవిష్కరణాత్మక ఆలోచనలను పెంపొందిస్తాయి అని వారు అభిప్రాయపడ్డారు.

## చలో ఇందిరాపార్క్ - బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలి

### 24న మహాధర్నాను విజయవంతం చేద్దాం

### ధర్మ సమాజ్ పార్టీ మండలాధ్యక్షులు : అమర్ మహారాజ్



కోనరావుపేట (ప్రశ్న న్యూస్)హైదరాబాద్ లోని ఇందిరా పార్కు వద్ద ఈనెల 24 న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని నిర్వహించనున్న మహా ధర్నాను విజయవంతం చేయాలని ధర్మ సమాజ్ పార్టీ కోనరావుపేట మండల అధ్యక్షులు అమర్ మహారాజ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు న్యాయం జరగాలంటే రిజర్వేషన్‌ను రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలని కోరారు.ఈ నేపథ్యంలో కోనరావుపేట మండల బీసీలు,బహుజన సంఘాలు ఈ మహాధర్నాకు అధికసంఖ్యలో తరలిరావాలని కోరారు.

## పాక్‌లో ధరల మంట.. కిలో టమాటా రూ. 600, అల్లం రూ. 750!

పొరుగు దేశం పాకిస్థాన్‌లో కూరగాయల ధరలు ఆకాశాన్నంటున్నాయి. ఆఫ్ఘనిస్థాన్‌తో సరిహద్దులో కొనసాగుతున్న ఉద్రిక్తతల కారణంగా నిత్యావసరాల ధరలు సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. ముఖ్యంగా రావల్పిండి నగరంలో కిలో టమాటా ధర ఏకంగా 600 రూపాయలకు చేరడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.ప్రస్తుతం టమాటాలకు డిమాండ్ ఎక్కువగా ఉందని, కానీ సరఫరా చాలా తక్కువగా ఉందని రావల్పిండి సబ్జీ మండీ ట్రేడర్స్ యూనియన్ అధ్యక్షుడు గులాం ఖాదిర్ తెలిపారు. "ఆఫ్ఘనిస్థాన్ నుంచి టమాటాల దిగుమతి పూర్తిగా నిలిచిపోయింది. సరఫరా తిరిగి పునరుద్ధరించబడే వరకు ధరలు తగ్గే అవకాశం లేదు" అని ఆయన స్పష్టం చేశారు. టమాటాలే కాకుండా ఇతర కూరగాయల ధరలు కూడా మండిపోతున్నాయి.

# రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం

- చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే : డాక్టర్ మేడిపల్లి సత్యం

- బోయినిపల్లి మండలంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



- చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే : డాక్టర్ మేడిపల్లి సత్యం

- బోయినిపల్లి మండలంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది అని చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల కేంద్రం తో పాటుగా తడగొండ, మర్లపేట, విలాసాగర్, కొదురుపాక,మాన్వాడ,కోరెం గ్రామాల్లో ప్యాక్స్,ఐకేపీ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే సత్యం బుధవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఇస్తూ కొనుగోలు చేస్తున్నామని వివరించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వంలో రైతులకు నాణ్యమైన విద్యుత్, ఎరువులు,మేలైన వంగడాలను ప్రభుత్వం తరుపున అందిస్తున్నామని తెలిపారు.రైతులకు ఏక కాలంలో రైతు ప్రయోజనాలు కోసం రూ.20 వేల కోట్ల మేర రుణమాఫీ చేయడం జరిగిందని వెల్లడించారు. కొనుగోలు చేసిన ధాన్యం పంపిణీ చేయడం కోసం అదనంగా నూతన లారీ ఏజెన్సీలకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. సన్న వడ్లు పండించే రైతులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి క్వింటాల్ కు అదనంగా రూ. 500 ఇస్తుందని తెలిపారు. గతంలో వడగాలి,వర్షాలవల్ల నష్టపోయిన రైతులకు ఆదుకున్నామని పేర్కొన్నారు.



పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.కొనుగోలు కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని వివరించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చూడాలని, సరిపడా టార్పలిన్ కవర్లు,గన్నీ సంచులు,ఇతర సామాగ్రి అందుబాటులో ఉంచాలని ఎమ్మెల్యే ఆదేశించారు. రైతులు పండించిన పంట చివరి గింజ వరకు కొంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం,మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఆయా గ్రామాల రైతులు,ఆయా గ్రామాల ప్రజలు, తదితర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# గర్భిణీలకు, బాలింతలకు నాణ్యమైన పోషకాహారం అందించాలి

- జిల్లా సంక్షేమ అధికారి : పి. లక్ష్మీరాజం

చంద్రంపేట అంగన్వాడీ కేంద్రాల సందర్శన - అసంతృప్తి వ్యక్తం



బోయినిపల్లి / సిరిసిల్ల (ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లా సంక్షేమ అధికారి పి. లక్ష్మీరాజం బోయినిపల్లి మండలంలోని కొదురుపాక సెక్టార్ పరిధిలోని వెంకట్రావుపల్లి గ్రామ అంగన్వాడీ కేంద్రాన్ని బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న పిల్లల పూర్వ ప్రాథమిక విద్యా స్థాయిలను,వారికి అందిస్తున్న పోషకాహారాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అలాగే గర్భిణీలకు,బాలింతలకు అందజేస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను కూడా సమీక్షించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సిబ్బందికి పలు సూచనలు చేస్తూ, "పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు సరైన మోతాదులో, నాణ్యమైన పోషకాహారం తప్పనిసరిగా అందించాలి" అని సూచించారు.రోజువారీగా పాలు,గుడ్లు,పప్పులు, ఆకుకూరలతో కూడిన ఆహారం అందించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. అనంతరం సిరిసిల్ల పట్టణంలోని చంద్రంపేటలోని రెండు అంగన్వాడీ కేంద్రాలను కూడా పరిశీలించారు. అక్కడి పరిస్థితుల పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ, సమయపాలన పాటించాలని, సేవల నాణ్యతను మెరుగుపరచాలని సిబ్బందిని ఆదేశించారు.

# టీపీఎస్ సుకన్య బాధ్యతల స్వీకరణ

మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మేడ్చల్, ఎల్లంపేట మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ గా వచ్చిన సుకన్య బాధ్యతలను స్వీకరించింది. ఇదివరకు ఉన్న టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ రాధాకృష్ణారెడ్డి ఇటీవల లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ విషయం తెలిసిందే. ఆయన స్థానంలో నల్గొండ మున్సిపల్ లో పనిచేస్తున్న టిపిఎస్ సుకన్య మేడ్చల్ ఎల్లంపేట మున్సిపాలిటీలకు టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ గా బదిలీపై వచ్చారు. ఈ మేరకు బుధవారం న కమిషనర్ చంద్రప్రకాష్ రెడ్డి సమక్షంలో బాధ్యతలను స్వీకరించారు. ఎల్లంపేట మున్సిపాలిటీకి సైతం టిపిఎస్ సుకన్య వెళ్లగా కమిషనర్ అందుబాటులో లేకపోవడం వల్ల మళ్లీ వెనక్కి వచ్చినట్టు తెలిసింది.

**రెండు మున్సిపాలిటీలకు ఇంచార్జ్ బాధ్యతలు**

టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ గా బదిలీపై వచ్చిన సుకన్య మేడ్చల్, ఎల్లంపేట మున్సిపాలిటీలకు ఇంచార్జ్ గా వ్యవహరించనున్నారు.

**కొత్త టీపీఎస్ కు సమస్యల స్వాగతం..**

మేడ్చల్ జిల్లాకు కొత్తగా వచ్చిన టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ కు సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ సుకన్యకు మేడ్చల్ తో పాటు ఎల్లంపేట మున్సిపాలిటీ లో బాధ్యతలను నిర్వర్తించాల్సిన అవసరం ఉంది. అయితే ఈ రెండు




మున్సిపాలిటీలో కొత్త టి పి ఎస్ కు సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. మేజర్ మున్సిపాలిటీ అయినా మేడ్చల్ మున్సిపాలిటీలో కొత్త టి పి ఎస్ సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని కె ఎల్ ఆర్ వెంచర్ లో అక్రమ కట్టడాల పై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది దీంతోపాటు అక్రమ లేఅవుట్ల పై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ఎలాంటి అనుమతులు లేకుండా మేడ్చల్ మున్సిపల్ పరిధిలో అక్రమ లేబట్లు వెలుస్తున్నాయి. వీటిపై కొత్తగా వచ్చిన టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ సుకన్య దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

**ఎల్లంపేట మున్సిపాలిటీలో...**

మేడ్చల్ జిల్లాలో కొత్తగా ఏర్పడిన ఎల్లంపేట మున్సిపాలిటీలో పరిస్థితి దారుణంగా ఉంది. నూతనంగా ఎల్లంపేట మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ గా వచ్చిన సుకన్య ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. నూతన మున్సిపాలిటీ కావడం. పాత టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ రాధాకృష్ణారెడ్డి ఇక్కడే ఏసీబీ ట్రాప్ కావడం వంటి విషయాలలో కొత్తగా వచ్చిన టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ సుకన్య ఆచితూచి అడుగులు వేయాల్సిన అవసరం ఉంది. ఇక్కడ సైతం ఎలాంటి అనుమతులు లేని షెడ్ల నిర్మాణం, జి ప్లస్ టు అనుమతులు పొంది అదనంగా రూములు చేపట్టిన భవనాలు ఉన్నాయి. ఈ విషయంలో సైతం టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ సుకన్య దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

# ప్రత్యేక సైబర్ మెద ఐ కి విశేష స్పందన

మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మేడ్చల్ లోని పోలీస్ ట్రైనింగ్ కాలేజ్ ఈనెల 22, సైబర్ మేధా %ూ×% పేరుతో ప్రత్యేక సైబర్ సెక్యూరిటీ అవగాహన కార్యక్ర మానికి విశేష స్పందన లభించింది.. సైబర్ నేరాల పెరుగుదల నేపథ్యంలో సురక్షిత డిజిటల్ వాతావరణ నిర్మాణంలో కృత్రిమ మేధస్సు పాత్రపై ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ కార్యక్రమ లక్ష్యం. ఇందులో సుమారు 200 మంది సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో బాధ్యతాయుతమైన ఆన్‌లైన్ ప్రవర్తన, సైబర్ ముప్పుల నివారణ, ప్రజల్లో అవగాహన వ్యాప్తిపై దృష్టి సారించారు. నిపుణులు సైబర్ నేరాల ధోరణులు, రక్షణ చర్యలు, నైతిక డిజిటల్ వినియోగంపై ప్రాధాన్యం వివరించారు. పోలీస్ స్మారక వారోత్సవంలో భాగంగా గురు నానక్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కాలేజ్ విద్యార్థులతో ఓపెన్ హౌస్ సెషన్ నిర్వహించారు. విద్యార్థులకు ప్రాథమిక పోలీసింగ్, సైబర్ నేరాల నివారణా పద్ధతులు, మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పి. మధుకర్ స్వామి మాట్లాడుతూ, ఈ రెండు కార్యక్రమాలు యువతలో డిజిటల్ లిటరసీ పెంపు మరియు పోలీసు ప్రజల భాగస్వామ్యాన్ని బలోపేతం




చేస్తున్నాయని తెలిపారు. సైబర్ భద్రత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ, కృత్రిమ మేధస్సు నిపుణురాలు శ్ ప్రమీలారుణ్, డి.ఎస్.పీ.,వైస్ ప్రిన్సిపాల్ కె.వి. విజయ్ కుమార్, అలాగే ఇన్స్పెక్టర్లు మంజుల, వై.వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, కె.కిరణ్, ఎ .నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక
గురువారం 23 అక్టోబర్2025

# బీసీల హక్కుల సాధన దిశగా

# “చలో రాజ్ భవన్”ముట్టడికి పిలుపు

## - రాజన్న సిరిసిల్ల జిల్లా బీసీ సంక్షేమ సంఘం

## అధ్యక్షులు : బత్తుల మహేందర్ యాదవ్



వేములవాడ (ప్రశ్న న్యూస్)తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుని పిలుపు మేరకు అక్టోబర్ 23, నేడు గురువారం రోజున జరగనున్న రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, ఉద్యోగాలు,స్థానిక సంస్థలలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం బీసీ సమాజం ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయాలన్న ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా నాయకులు మొగలి కరుణాకర్, పార్వతి మహేష్, నూనె మల్లేశం, నక్క కొమురయ్య, వాసం మల్లేశం, శీలం శ్రీనివాస్, బండారి గవాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవ్యవస్థ బలపడాలంటే బార్ - బెంచ్ సమన్వయం అవసరం

## వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి : జ్యోతిర్మయి

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం -

## శాలువాతో సన్మానం - పూల మొక్క అందజేత

## బార్ అసోసియేషన్ అధ్యక్షులు : గుడిసె సదానందం



వేములవాడ (ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి ఆరు నెలల మెటర్నిటీ సెలవు ముగించుకొని బుధవారం తిరిగి విధుల్లో చేరారు. ఈ సందర్భంగా వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో న్యాయవాదుల బృందం న్యాయమూర్తిని మర్యాదపూర్వకరా కలిసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించి పూల మొక్కను అందజేశారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి జ్యోతిర్మయి మాట్లాడుతూ “బెంచ్%-%బార్ మధ్య పరస్పర గౌరవం,అవగాహన ఉంటేనే న్యాయ వ్యవస్థ సజావుగా సాగుతుంది. న్యాయవాదులు ఎదుర్కొనే ఇబ్బందులను నిస్సంకోచంగా తెలియజేయండి,” అని సూచించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, స్పోర్ట్స్ , కల్చరల్ సెక్రటరీ గుజ్జె మనోహర్, సీనియర్ ఈసీ మెంబర్ కనికరపు శ్రీనివాస్, లేడీ రిప్రజెంటేటివ్ జక్కుల పద్మ,జూనియర్ ఈసీ సభ్యులు యామ తిరుపతి, బూర సరిత తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో వ్యక్తిత్వ వికాస శిక్షణా సదస్సు..!!





జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) అక్టోబర్ 22. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ జూలూరుపాడు పాఠశాలలో విద్యార్థులకు బంగారు తల్లి ఫౌండేషన్ వారి సహకారంతో, పాఠశాల హెచ్ఎం లక్ష్మీనరసయ్య ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వక్తగా వై సురేందర్ ప్రసంగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు జీవితము లక్ష్యము ఆకర్షణ కోరికలు వంటి విషయాలపైన అవగాహన కల్పించారు. ఇప్పుడున్న ఏఐ జనరేషన్ కి తగ్గట్టుగా ఉండాలి అంటే ప్రతి విద్యార్థి స్కిల్స్ తో కూడినటువంటి విద్యాభ్యాసం చేయాలి అని తెలియజేయడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ కార్యక్రమం ప్రతి విద్యార్థికి చాలా ఉపయోగపడుతుంది అని ఆకలని సైతం మరిపించేలా వారి మాటలు విద్యార్థులు ఆకట్టుకున్నాయని విద్యార్థులు స్టేజి మీదకు వచ్చి మాట్లాడుతూ వారి జీవితంలో ఏం చేయాలనుకున్నారో చెప్పటం వారికి ఆనందాన్ని ఇచ్చింది అని తెలియజేశారు. అదేవిధంగా చదువుతోపాటు విలువలను బోధించడంలో అందించడంలో వారి పాఠశాల ఎప్పుడు ముందుంటుంది అని ప్రతి విద్యార్థి అభివృద్ధి పథంలో నడవాలి అని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. స్వర్గ పాల్గొన్న విద్యార్థులకు బంగారు తల్లి ఫౌండేషన్ ద్వారా సర్టిఫికెట్ కూడా అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు చాలా చురుగ్గా పాల్గొన్నారు అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బృందం పాల్గొన్నారు.

# భావిభారత పౌరుల్లో పోలీసు వ్యవస్థపై అవగాహన పెంపు లక్ష్యంగా ఓపెన్ హౌస్

## వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ : వీర ప్రసాద్

## ఇన్స్పెక్టర్ వీర ప్రసాద్ ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్



వేములవాడ (ప్రశ్న న్యూస్)వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో సర్కిల్ ఇన్స్పెక్టర్ వీర ప్రసాద్ ఆధ్వర్యంలో ఆర్ఎస్ఐ రాజు,సిబ్బందితో కలిసి ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీసు శాఖ పనితీరు,ట్రాఫిక్ నియమాలు,రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. విద్యార్థులు పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, పోలీసుల విధులు, బాధ్యతలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. అనంతరం ట్రాఫిక్ నియమాలు పాటించే అవసరం, రోడ్డు భద్రతా చట్టాల ప్రాముఖ్యతపై ప్రదర్శనలు,చర్చలు నిర్వహించబడ్డాయి.

ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ మాట్లాడుతూ “ఇలాంటి అవగాహన కార్యక్రమాలు పోలీసులు,ప్రజల మధ్య నమ్మకాన్ని పెంచుతాయి.చిన్న వయసులోనే పిల్లల్లో పౌర బాధ్యతా భావం పెంపొందించడంలో ఇవి మైలురాయి అవుతాయి. భవిష్యత్తులో బాధ్యత గల పౌరులుగా ఎదగడానికి ఇవి బలమైన పునాది” అని పేర్కొన్నారు.విద్యార్థులు కూడా ఆసక్తిగా పాల్గొని ప్రశ్నలు అడిగి,అధికారుల నుంచి సమాధానాలు పొందారు. ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది.

# ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం సిద్ధం

**- నెల్లూరులో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి పొంగూరు నారాయణ**

**- ప్రస్తుత వర్షాలు నేపథ్యంలో చేపడుతున్న చర్యలపై మంత్రి ఆరా**

**- వర్ష ప్రభావిత ప్రాంతాలను గుర్తించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచన**

**- నెల్లూరులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం రూ.165 కోట్లు విడుదలైనట్లు తెలిపిన మంత్రి నారాయణ**



నెల్లూరు(ప్రశ్న న్యూస్)ప్రస్తుతం వర్షాల నేపథ్యంలో అధికారులు ఎలాంటి వాతావరణ పరిస్థితులునైనా ఎదుర్కునేందుకు సిద్ధంగా ఉండాలని, ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలియజేశారు. బుధవారం నెల్లూరు గోమతి నగర్ మంత్రి క్యాంప్ కార్యాలయంలో ప్రస్తుత వాతావరణ పరిస్థితులపై అధికారులతో సమావేశం నిర్వహించారు. వర్షాలు విపరీతంగా కురుస్తున్న కారణంగా చేపట్టాల్సిన చర్యల గురించి దిశ నిర్దేశం చేశారు. వర్షపు నీరు సులువుగా ప్రవహించేలా తగిన ఏర్పాట్లు చేపట్టాలని, ఈ క్రమంలో కాలువలపై ఆక్రమణలు ఏమన్నా ఉంటే వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలంటూ ఆదేశించారు. పలు అంశాలపై మంత్రికి అధికారులు విన్నవించారు. చేపడుతున్న చర్యలను వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ గారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఆత్మకూరులో అత్యధికంగా 146.5 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైందని తెలిపారు. వర్షాల క్రమంలో ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలన్నారు. వర్ష ప్రభావిత ప్రాంతాలను గుర్తించి ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. అయితే కాలువల్లో పూడికతీత పనులు చేయడం వల్ల నెల్లూరు కార్పొరేషన్ లో ఎక్కడా నీరు నిలవడం లేదన్నారు. అదేవిధంగా 123 మున్సిపాలిటీల్లో రూ.50 కోట్లతో పూడిక తీత పనులు చేపట్టామని తెలిపారు. నెల్లూరు సిటీలో 47 పార్కులను అభివృద్ధి చేశామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నెల్లూరులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం రూ.165 కోట్లు విడుదల చేశారని తెలిపారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని స్పష్టం చేశారు. దగదర్తిలో ఎయిర్పోర్ట్ కు త్వరలో సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేస్తారన్నారు. అలాగే కోవూరు సుగర్ ఫ్యాక్టరీ దగ్గర పరిశ్రమ ఏర్పాటు చేసి వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. నెల్లూరును మంచి మోడల్ సిటీగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. కొద్ది రోజులు ఓపిక పడితే ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఇస్తామన్నారు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసాన్ని సరి చేస్తున్నామని, గత ప్రభుత్వం ప్రజలకు అవసరమైన కనీస మౌలిక వసతులు కల్పించడంలో విఫలమైందన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎల్ ఆర్ ఎస్, బి ఆర్ ఎస్, తీసుకొచ్చామని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కావలికి టౌన్ ప్లానింగ్ వాళ్ళు వెళ్ళి పరిశీలిస్తే రాజకీయ రంగు పులుముతున్నారని తెలిపారు. నెల్లూరులో 3 అంతస్తులకు అనుమతులు తీసుకుని 7 అంతస్తులు కడితే వాటిని కూల్చేశామని స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా కడితే కూల్చడం ఖాయమన్నారు. పంట కాలువలను చాలా మంది ఆక్రమించారని, అలాంటి ఆక్రమాలలో వెంటనే తొలగించాలంటూ అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, టీడీపీ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, కమిషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# బోయినిపల్లి పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

**- అమర పోలీసు వీరుల త్యాగాలు అందరికీ స్ఫూర్తిదాయకం**

**- బోయినిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ : రమాకాంత్**

**- అమరుల త్యాగఫలమే మన స్వేచ్ఛ**

**- వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ : శ్రీనివాస్**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) సందర్భంగా బోయినిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం బుధవారం నిర్వహించబడింది. బోయినిపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీసు చట్టాలు,సీసీ కెమెరాల ప్రాధాన్యత,ఫింగర్ ప్రింట్ డివైస్,ట్రాఫిక్ ఎక్విప్మెంట్,రోడ్డు భద్రతా నిబంధనలు, సైబర్ నేరాలపై జాగ్రత్తలు వంటి అంశాలపై అవగాహన కల్పించబడింది.ఈ సందర్భంగా ఎస్ఐ రమాకాంత్ మాట్లాడుతూ, “పోలీస్ అమరవీరుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం. చట్టాన్ని గౌరవించడం, రోడ్డు నిబంధనలు పాటించడం ద్వారా మనం ప్రమాదాలను అరికట్టగలం. విద్యార్థులు సైబర్ నేరాల వలలో పడకుండా జాగ్రత్తగా ఉండాలి. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల దుష్ప్రభావం గురించి కూడా అవగాహన కలిగి ఉండాలి,” అన్నారు.అనంతరం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ “అమరుల త్యాగఫలంగానే మనం స్వేచ్ఛగా, స్వతంత్రంగా జీవిస్తున్నాం” అని పేర్కొన్నారు.విద్యార్థులు డయల్ 100, సైబర్ నేరాల కోసం 1930 టోల్ ఫ్రీ నంబర్ వినియోగం వంటి విషయాలపై కూడా అవగాహన పొందారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,ఏఎస్ఐ మల్లేష్,హెడ్ కానిస్టేబుల్ కనుకయ్య,శ్రీనివాస్ రావు, రిసెప్షన్ కానిస్టేబుల్ ఇంతియాజ్, సైబర్ క్రైమ్ కానిస్టేబుల్ లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నరసింహునికి ప్రత్యేక పూజలు





యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)నారసింహుని జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారికి అష్టోత్తర శతఘటాభిషేకం నిర్వహించారు. ఆలయ అర్చకులు108 కలశాలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసి కలశాలలోని జలాలకు ప్రత్యేక పూజలు చేశారు.108 కలశాలలోని జలాలతో పాటు పంచామృతం తో మిళితమైన సుగంధ ద్రవ్యలతో పంచసూక్త పఠనాలు, వేదమంత్రలు,మంగళ వాయిద్యాల నడుమ నరసింహునికి అష్టోత్తర శత ఘటాభిషేకం వైభవంగా నిర్వహించారు.అలాగే స్వాతి నక్షత్రం సందర్భంగా వైకుంఠ ద్వారం వద్ద పూజలు నిర్వహించి గిరి ప్రదక్షిణ చేశారు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య,జిల్లా కలెక్టర్ హనుమంతరావు,ఆలయ అధికారులు,ఎస్పీఎఫ్ అధికారులు, ఆలయ సిబ్బంది, భక్తులు,స్థానికులు..గిరి ప్రదక్షిణ చేసిన అనంతరం లక్ష్మీ నరసింహుడిని దర్శించుకున్నారు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య,జిల్లా కలెక్టర్ హనుమంతరావు.వాళ్లకు ఆలయ సంప్రదాయ స్వాగతం పలికారు ఆలయ అర్చకులు దర్శనానంతరం వేదమండపం లో వేదాశీర్వచనం చేశారు.స్వామి వారి లడ్డు ప్రసాదం అందజేశారు ఆలయ అధికారులు.ఆలయ కొండ చుట్టూ అధిక సంఖ్యలో భక్తులు గిరి ప్రదక్షిణ చేసి మొక్కులు తీర్చుకున్నారు.కోలాటాలు,భక్తి గీతాలాపనాలు,భజనలు,లక్ష్మీ నరసింహుడి నామస్మరణ చేస్తూ గిరిప్రదక్షిణ చేశారు.గిరి ప్రదక్షిణ చేసి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక
గురువారం 23 అక్టోబర్2025

## యాదగిరిగుట్టలో జోరుగా సత్యనారాయణ స్వామి వ్రతాలు



యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి కార్తీక మాసం భక్తుల సందడి మొదలైంది.కార్తీక మాసం మొదటిరోజు కావడంతో భక్తులు విష్ణు పుష్కరిణి లో స్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు.వ్రత మండపంలో సత్యనారాయణ స్వామి వ్రతలు నిర్వహించుకుని కొండపైన స్వామి వారిని దర్శించుకుంటున్నారు. కార్తీక దీపారాధన చేసుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు. భక్తులు అలాగే కొండపైన శివాలయంలో పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించుకుంటున్నారు.పరమ పవిత్ర కార్తీక మాసంలో యాదగిరిగుట్ట ఆలయాన్ని సందర్శించడం ముక్తిదాయకం అన్నారు. ఆలయ అర్చకులు కార్తీక మాసంలో యాదగిరిగుట్ట కు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ అధికారులు తెలిపారు.

## దోపిడి,పీడన లేని సమాజం కోసం పోరాడుదాం:కన్నెగంటి రవి

### తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ కోకన్వీనర్



తార్నాక(ప్రశ్న న్యూస్)భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సికింద్రాబాద్ నియోజకవర్గంలో సిపిఐ నూరు వసంతాల సందర్భంగా "సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లు పరిష్కార మార్గాలు "అనే అంశంపై లాలాపేట్ లో కొమురెల్లి బాబు అధ్యక్షతన సెమినార్ నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా కన్నెగంటి రవి మాట్లాడుతూ పెట్టుబడిదారీ వ్యవస్థ సృష్టించిన అనేక సమస్యలలో నిరుద్యోగం, పేదరికం,పర్యావరణ విధ్వంసం. కార్మిక వర్గాన్ని దోపిడీ చేయడం, రైతుల ఆత్మహత్యలు, యువతను గంజాయి మత్తు పదార్థాలకు బానిసలుగా చేయటం,మానవ సంబంధాలలో వచ్చిన పెను మార్పులు.కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వము కార్పొరేట్ వర్గాల ప్రయోజనాలను కాపాడటం కోసం మాత్రమే వనరులను వారికి కట్టబెడుతూ పర్యావరణ విధ్వంసానికి పాల్పడుతున్నారు.నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడంలో వైఫల్యం చెందిన పాలకులు యువతను మత రాజకీయాల వైపు దారి మళ్లిస్తూ తమ అధికార పీఠాన్ని కాపాడుకుంటున్నారు. సమస్యలను పరిష్కరించలేని పాలకవర్గం డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలను యదేచ్ఛగా వినియోగించేలా చూస్తున్నారూ. సమాజంలో మత్తుకు బానిస అయిన యువత స్వంత కుటుంబ సభ్యుల పైనే దాడులకు తెగబడుతున్నారు.

**సమాజ నిర్మాణంలో సిపిఐది కీలకపాత్ర..**

బ్రిటిష్ సామ్రాజ్యవాదం నుంచి మొదలుకొని నేడు కొనసాగుతున్న పాలకవర్గానికి వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించి ప్రజలకు హక్కులను సాధించటం జరిగింది. ఈ పోరాటంలో అనేకమంది మెరికలు లాంటి యువకిశోరాలు తమ జీవితాలను త్యాగాలు చేయడం జరిగింది. భవిష్యత్తులో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టు పార్టీ పోరాటాలకు పదం పెడుతుందని తెలిపారు. విద్యార్థి ,యువజన, కార్మిక, మహిళ, సబ్బండ వర్గాల ప్రజల ప్రయోజనాల కోసం సంఘాలను నిర్మించి సమాజ మార్పులో భాగమైంది.

**బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కార్యదర్శి..**

బడి ఈడు పిల్లలను స్కూళ్లలో చేర్పించి వారికి ఉచిత నాణ్యమైన విద్యను అందించడం ద్వారానే సమాజంలో మార్పు వస్తుంది.

**తెలంగాణ ప్రజా నాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

సాంస్కృతిక ఉద్యమాల ద్వారా ప్రజలను చైతన్యం చేస్తూ మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ఉద్యమిద్ధం. ఈ కార్యక్రమంలో సిపిఐ సికింద్రాబాద్ నియోజకవర్గ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్, అడ్డగుట్ట కార్యదర్శి యాదగిరి, గౌరీ నాగరాజు, తార్నాక కార్యదర్శి సయ్యద్ గౌస్,మహిళా హక్కుల నాయకులు శోభ,సువర్ణ. రాములు, యాకయ్య, రమేష్, సింగరయ్య, లెనిన్, దస్తగిరి, యాదగిరి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ లక్ష్యం గడువులోగా పూర్తి చేయాలి

### రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్



సిరిసిల్ల( ప్రశ్న న్యూస్) సీఎంఆర్ లక్ష్యం గడువులోగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. 2024-25 ఖరీఫ్, రబీ సీజన్ సీఎంఆర్ లక్ష్యం పై జిల్లాలోని రైస్ మిల్లర్లతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోనిఆడిటోరియంలో అదనపు కలెక్టర్ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2024-25 ఖరీఫ్, రబీ సీజన్ లో 479922 టన్నుల ధాన్యం దిగుమతి చేసుకున్నారు. దీనికి గాను 324801.263 టన్నుల బియ్యం ఇవ్వాల్సి ఉండగా 136711.466 టన్నుల బియ్యం ఎఫ్‌సిఐ కి దిగుమతి చేశారు. ఇంకనూ 188089.799 టన్నుల బియ్యం దిగుమతి చేయాల్సి ఉంది. జిల్లాలోని రైస్ మిల్లర్లందరూ వారికి కేటాయించిన ధాన్యాన్ని ఎఫ్ సీ ఐ కి సీఎంఆర్ అందజేయాలని ఆదేశించారు.అనంతరం జిల్లాలోని మిల్లుల వారిగా ఇచ్చిన లక్ష్యం వారు పూర్తి చేసిన ఉత్పత్తి వివరాలు వెల్లడించారు. ఇప్పటివరకు సీఎంఆర్ ఇవ్వడంలో వెనుకబడిన మిల్లులను గుర్తించి వెంటనే అందించేలా చర్యలు తీసుకోవాలని, ఆయా మిల్లులను నిత్యం తనిఖీ చేయాలని అధికారులు ఆదేశించారు. సీఎంఆర్ ఇవ్వడంలో నిర్లక్ష్యం వహించే రైస్ మిల్లులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైస్ మిల్లర్లు ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లాలోని రైస్ మిల్ యజమానులందరూ సమన్వయంతో ప్రభుత్వం అందించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని వివరించారు. లారీల కాంట్రాక్టర్లు తాము ఇచ్చిన సంఖ్యకు అనుగుణంగా వాహనాలను కేంద్రాలకు అందుబాటులో ఉంచాలని, రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు.సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్రప్రకాష్, రైస్ మిల్లుల యజమానులు, డీటీలు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్ అభినందించిన ఎస్పీ అశోక్ కుమార్

**-24.5 గ్రాముల గోల్డ్ రికవరీ**
**-జగిత్యాల,మంచిర్యాల, నిజామాబాద్, అదిలాబాద్, నిర్మల్ జిల్లాలలో చోరీలు**
**-గతంలో మహారాష్ట్రలోని నాందేడు, హింగోలి జిల్లాలలో సైతం దొంగతనాలు**





జగిత్యాల జిల్లా(ప్రశ్న న్యూస్)జగిత్యాల జిల్లాలోని జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ధరూర్ గ్రామంలో 2025 అక్టోబర్ 13న తెల్లవారుజామున ఇంటి తాళాలు పగలగొట్టి ఇంటిలో గల బంగారు, వెండి, నగదు రూపాయలను దొంగిలించినారని అని ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీస్ వారు కేసు నమోదు చేయగా, జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జగిత్యాల డిఎస్పి రఘు చంధర్ ఆదేశాల మేరకు జగిత్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ ఆధ్వర్యంలో స్పెషల్ గా మూడు టీమ్ లు ఏర్పాటు చేసి నిందితుల గురించి గాలింపు చర్యలు చేపట్టి, సాంకేతిక పరిజ్ఞానంతో బుధవారం నిందితులను ధరూరు గ్రామ శివారులోని జగిత్యాల బైపాస్ రోడ్డు దగ్గర నిందితులు కారులో వెళుతుండగా వారిని పట్టుకొని బంగారు ఆభరణాలు రికవరీ చేయడం జరిగిందని తెలిపారు.అదే విధంగా 2025 అక్టోబర్ 2 నాడు మెట్పల్లి వైన్ షాప్ దగ్గర దొంగతనాలు చేసిన నిందితుడు అరెస్టు చేయడమైనది. నిందితులను పట్టుకోవడంలో సహకరించిన జగిత్యాల పోలీస్ సిబ్బంది జగిత్యాల రూరల్ ఎస్సై ఎన్ సధాకర్, మెట్పల్లి ఎస్సై పి . కిరణ్ కుమార్, బీర్పూర్ ఎస్సై రాజు, ఎఎస్సై ఎం.సత్తయ్య , కానిస్టేబుల్ ఎం.శ్రీనివాస్, ఏ.మోహన్, ఎస్. రమేష్, ఎన్ శ్రీనివాస్, ఎస్ .కిరణ్, ఎస్.విశాల్, ప్రణయ్,ఆంజనేయులు, సత్యనారాయణ, సాంకేతిక పరిజ్ఞాన నిపుణులైన మల్లేష్, మహేష్, రాజశేఖర్ అను వారిని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ అభినందించినారు. 2025 అక్టోబర్ 13న తెల్లవారుజామున జగిత్యాల జిల్లాలోని ధరూర్ గ్రామాలలో నాలుగు ఇండ్లలో జరిగిన దొంగతనాలు మరియు 2025 అక్టోబర్ 2 నాడు మెట్పల్లి వైన్ షాప్ దగ్గర దొంగతనాలు చేసిన నిందితుడు అరెస్టు చేయడమైనది.

# భూ భారతి చట్టంపై జీపివోలు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి : జ కలెక్టర్ సత్యప్రసాద్

**-కలెక్టరేట్లో 218 మంది నూతన జీపివోలకు విధులు, బాధ్యతలపై శిక్షణ, అవగాహన కార్యక్రమం**



జగిత్యాల జిల్లా (ప్రశ్న న్యూస్)బుధవారం జగిత్యాల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జీపివోలకు భూ భారతి చట్టంపై శిక్షణ, అవగాహన విధి నిర్వహణ బాధ్యతల గురించి కార్యక్రమం నిర్వహించారు.ప్రతి రెవిన్యూ క్లస్టర్ కు ఒక గ్రామ పాలనాధికారి ( జీపివో ) ఉంటారు : కలెక్టర్ సత్య ప్రసాద్ గ్రామ పాలనాధికారులు రికార్డుల నిర్వహణ, భూమి హక్కుల రికార్డు (ఆర్.ఓ.ఆర్), వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ మరియు మ్యూటేషన్, వారసత్వంగా వచ్చిన భూములను మ్యూటేషన్, ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూమికి మ్యూటేషన్, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, పట్టాదారు పాసుపుస్తకాలు, వివిధ రకాల రెవెన్యూ సర్వీసుల గురించి నూతన జీపివోలకు శిక్షణ మరియు అవగాహన కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తెలిపారు.భూ భారతి చట్టంలోని ముఖ్యమైన సెక్షన్ల గురించి జీపివోలకు వివరించారు. అదేవిధంగా జీపివోలు గ్రామ పటం, ప్రాథమిక సమాచారం, నీరు, ఇసుక, ఇతర మైనింగ్ కార్యకలాపాలపై నియంత్రణతో పాటు,కులం, నివాసం,ఆదాయం, లోకల్ ఏరియా, ఇతర ధృవీకరణ పత్రాల మంజూరు కొరకు విచారణ నివేదిక లో క్రియాశీలంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. విలేజ్ మ్యాప్ ఖచ్చితంగా విధి నిర్వహణలో వెంట ఉండాలని, సెత్వార్, ఖాస్రా వంటి రికార్డులపై ఖచ్చితమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ప్రకృతి వైపరీత్యాలు, అసాధారణ సంఘటనలు జరిగినప్పుడు స్థానికంగా ఉండాలని, ప్రాథమిక సమాచారం మండల తహసీల్దార్, ఉన్నతాధికారులకు తెలియజేయాలని తెలిపారు. శిఖం భూములు, ప్రభుత్వ భూముల ఆక్రమణ జరగకుండా నెలలో కనీసం రెండుసార్లు సందర్శించాలని తెలిపారు. గ్రామాల్లోని ఇసుక, మట్టి అక్రమ రవాణా అరికట్టాల్సిన బాధ్యత జీపివోలదేనని తెలిపారు.జిల్లాలో టిప్పర్ లతో మట్టి, ఇసుక రవాణాకు అనుమతులు లేవని,స్థానిక తహసీల్దార్ అనుమతులతోఉదయం 8 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ట్రాక్టర్ లలో ఇసుక కానీ మట్టి కానీ రవాణా చేయవచ్చని తెలిపారు.రెవెన్యూ వ్యవస్థ ప్రభుత్వ పాలనలో కీలక పాత్ర పోషిస్తుంది: అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లతరెవిన్యూ చట్టాలపై సమగ్రంగా అవగాహన కలిగి ఉండాలని నూతన జీపివోలకు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత సూచించారు.గ్రామాల్లోని ప్రభుత్వ భూములను పరిరక్షించడంలో ముఖ్య భూమిక వహించాలని కోరారు.అలసత్వం చూపకుండా నిబద్ధత, క్రమశిక్షణ తో విధులు నిర్వహించాలని తెలిపారు. గ్రామభివృద్ధిలో గ్రామ పాలనాధికారుల బాధ్యత కీలకం కాగా ప్రలోబాలకు లొంగకుండా అర్జీదారుల అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదించాలని కోరారు.రెవెన్యూ సెక్షన్లపై పూర్తి పట్టుండాలని ఏవైనా సందేహాలుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.

**గ్రామంలోని భూ సమస్యలపై క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలి : అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్**

ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు అర్హులను ఎంపిక చేయాల్సిన బాధ్యత జీపివోలదే అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్ అని పేర్కొన్నారు.భూ భారతి చట్టం, సర్టిఫికేట్ వెరిఫికేషన్ లాంటి ముఖ్య పనులను జీపివోలు నిర్వర్తించాలని అందుకు పూర్తి అవగాహన తప్పనిసరిగా ఉండాలని కోరారు. రెవిన్యూ చట్టంలోని పలు ముఖ్య సెక్షన్ల గురించి వివరించారు.గ్రామసభల్లో నిర్వహించిన భూ భారతి సదస్సుల్లో వచ్చినటువంటి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించలన్నారు. గ్రామాల్లోని ఇసుక, మట్టి అక్రమ రవణాలను నిలువరించాల్సిన బాధ్యత జీపివోలదే అని తెలిపారు. చట్టాలను ఉపయోగించే సందర్భంలో రూల్స్ పాటించాలని,సమస్యలను పరిష్కరించే విషయంలో ఏవైనా సందేహాలుంటే పై అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.వో హకీమ్, సంబంధిత అధికారులు, జీపివోలు, తదితరులు పాల్గొన్నారు.

# అపమృత్యు భయాలు తోలగించే భగినీ హస్త భోజనం

వివాహనంతరం తనను చూడడానికి ఎంత పిలిచినను తన ఇంటికి రాని అన్నతమ్ములు అనుకోకుండా వస్తే ఆ స్త్రీ ఎంత ఆనందపడుతుందో ఈ భగినీ హస్త భోజనం వేడుకలో ప్రతిబింబిస్తుంది. కార్తీక శుద్ధ విదియ అంటే దీపావళి తరవాత రెండో రోజు ఈ వేడుకను జరుపుకుంటారు. భగినీ అంటే సోదరి. ఆమె పెట్టే భోజనం భగినీ హస్త భోజనం అంటారు. ఐదు రోజుల దీపావళి పండగ సందడిలో ఈ భగినీ హస్త భోజనం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ రోజు అన్నతమ్ముళ్ళు తన సోదరి చేతి భోజనం తింటే అపమృత్యు భయాలు తొలగిపోతాయి అని నమ్మకం. ఈ వేడుక వెనుక ఓ ఆసక్తికర కథ దాగి ఉంది.

**భగినీ హస్త భోజనం వెనుక ఉన్న పురాణ గాథ మార్కండేయుని కథ**



పరమశివుని భక్తుడైన మార్కండేయుడు అల్పాయుష్కుడు. ఆ సంగతి తెలిసి అతను పరమశివుని శరణు వేడుతాడు. మార్కండేయుని అంత్యకాలం సమీపించడం వల్ల యమధర్మరాజు అతని ప్రాణాలు తీయడానికి యమపాశాన్ని విసరబోగా, పరమశివుడు మార్కండేయుడు తనను శరణు వేడాడు కాబట్టి అతనిని విడిచి పెట్టమని చెబుతాడు. కానీ జీవుల మరణాల పట్ల ఖచ్చితంగా, పక్షపాతం లేకుండా వ్యవహరించే యముడు అందుకు ఒప్పుకోడు. మార్కండేయుడు ప్రాణాలు తీయటానికి యమపాశాన్ని విసురుతాడు. భయంతో శివలింగాన్ని ఆలింగనం చేసుకుంటాడు మార్కండేయుడు. ఆ పాశం వెళ్లి శివలింగాన్ని తాకుతుంది. తన భక్తుని విడిచి పెట్టమని చెప్పిన వినకుండా, నేరుగా తన శివలింగం మీదకే పాశాన్ని విసిరిన యమధర్మరాజుపై శివుడు ఆగ్రహించి తన త్రిశూలాన్ని విసురుతాడు. యముణ్ణి తరిమిన శివుని త్రిశూలం శక్తి ఎంతటిదో తెలిసిన యముడు దాని ధాటి నుంచి తప్పించుకోవటానికి పరుగెత్తుతాడు. త్రిశూలంతో శివుడు తరుముతుండగా ఏమి చేయాలో అర్థం కాని యమధర్మరాజు పరుగెత్తి, పరుగెత్తి చివరకు అనుకోకుండా తన చెల్లెలు యమున ఇంటికి వెళ్లి తలదాచుకుంటాడు. తన వివాహం అయిన తర్వాత ఎన్నిసార్లు పిలిచినను తనను చూడడానికి రాని యమధర్మరాజు రాకను చెల్లెలు యమున ఆనందంతో ఉబ్బితబ్బిబైపోయి అతనికి సకల మర్యాదలు చేస్తుంది. దీంతో యముడు చెల్లెల్ని చూసిన ఆనందంలో శివుడు త్రిశూలంతో వెంటాడడం మర్చిపోతాడు. చెల్లెలు చూపించే ఆధరణ, ప్రేమతో రుచికరమైన పిండి వంటలతో ఓతనకు ఇష్టమైన భోజనాన్ని వడ్డిస్తుంటుంటే పరవశించిపోతాడు. త్రిశూలంతో తరుముతు అక్కడకు వచ్చిన పరమ శివుడు అక్కడ అన్నా చెల్లెళ్ల అనుబంధాన్ని చూసి భోజనం చేసే వారిని సంహరించరాదని, ఒకేసారి ఇద్దరినీ అనుగ్రహిస్తాడు.

ఈ ఘటనతో రెండు ఉపకారాలు జరిగాయి. ఇటు మార్కండేయుని ప్రాణాలు నిలిచాయి. మార్కండేయుడు చిరంజీవిగా చిరకాలం జీవించాడు. రెండోది ఎంత పిలిచినను చెల్లెలి ఇంటికి వెళ్లని యముడు తొలిసారిగా చెల్లెలి ఇంటికి వెళ్లి ఆమె ఆతిధ్యాన్ని స్వీకరిస్తాడు. అన్నకు తృప్తికరంగా భోజనం పెట్టాలన్న యమున చిరకాల వాంఛ నెరవేరుతుంది. యమునకు అన్న ఇచ్చిన వరం శివుడి ఆగ్రహానికి గురి కాకుండా తనకు రక్షణ కల్పించి, తన కోసం చెల్లెలు చేసిన అతిథి మర్యాదలకు యముడు ముగ్ధుడవుతాడు. చెల్లెల్ని తనకు ఇష్టమైన వరం కోరుకోమంటాడు. అప్పుడు యమున కార్తీక శుద్ధ విదియ రోజు చెల్లెలి ఇంటికి వెళ్లి, ఆమె చేతి వంట తినే సోదరుడికి నరకలోక వాసం తప్పించి, అపమృత్యు దోషం కలగకుండా ఉండేలా వరం ఇవ్వమని కోరుకుంటుంది. అలాగే ఈ రోజున అతిథి మర్యాదలతో అన్నను ఆదరించిన సోదరికి సౌభాగ్యాలు కలిగేలా దీవించమని కోరుతుంది. చెల్లెలి కోరిక విన్న యముడు పరమానంద భరితుడై తథాస్తు అంటాడు. అలా ప్రతీ ఏటా కార్తీక శుద్ధ విధియనాడు చెల్లెలి ఇంటికి వచ్చి, ఆమె చేతి వంట తింటానని వరం ప్రసాదిస్తాడు.

**పండుగ ఒక్కటే-పేర్లు అనేకం**

ఈ పండుగనే రకరకాల పేర్లతో జరుపుకుంటారు. అద్వితీయ పర్వదినంగా పేరు పొందింది. కాబట్టి యమ ద్వితీయ అని, పుష్ప ద్వితీయ, కాంతి ద్వితీయ అని జరుపుకుంటారు. అలాగే ఉత్తర భారతంలో భాయ్ దూజ్ పేరిట జరుపుకుంటారు. కుటుంబ వ్యవస్థను బలోపేతం చేసే పండుగలు నేటి యాంత్రిక యుగంలో అన్ని సంబందాలు కనుమరుగవుచున్న నేపథ్యంలో కుటుంబ సభ్యుల మధ్య పరస్పర అవగాహన, సంబంధ బాంధవ్యాలు పునరుద్ధరించి తద్వారా భారతీయ కుటుంబ వ్యవస్థ దృఢపడటానికి ఇలాంటి పండుగలు దోహదం చేస్తాయి. భగినీ హస్తభోజనం రోజు అన్నతమ్ములు తమ తమ సోదరి ఇంటికి చీరసారెలతో వెళ్లి ఆమె చేతి భోజనం తిని పది కాలాలు ఆయురారోగ్యాలతో చిరంజీవిగా



వర్ధిల్లాలని కోరుకుందాం.

**రవికుమార్ సంతోజు**
**బడంగ్ పేట్. రంగారెడ్డి (జిల్లా)**

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక
గురువారం 23 అక్టోబర్2025

# ఐశ్వర్య లక్ష్మి.. వ్వాటే బ్యూటీ



సౌత్‌లో హీరోయిన్ గా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సొంతం చేసుకున్న అందాల భామ ఐశ్వర్య లక్ష్మి. ఈ మలయాళీ భామ నటిగా కెరియర్ మొదలు పెట్టింది కూడా మాతృభాషలోనే. తరువాత కోలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చి అక్కడ సక్సెస్ ఫుల్ హీరోయిన్ గా ఎదిగింది. మణిరత్నం పొన్నియన్ సెల్వన్ సిరీస్ లో ఇంటరెస్టింగ్ రోల్ లో ఈ బ్యూటీ నటించింది. ఆ పాత్రకి మంచి గుర్తింపు వచ్చింది. తెలుగులో కూడా మట్టికుస్తీ, గాడ్సే, అమ్ము లాంటి చిత్రాలలో నటించి మెప్పించింది. నటిగా విమర్శకుల ప్రశంసలు సైతం ఈ భామ సొంతం చేసుకుంటుంది. రీసెంట్ గా వచ్చిన దుల్కర్ సల్మాన్ కింగ్ ఆఫ్ కోతా సినిమాలో ఆమె నటించింది. ఐశ్వర్య లక్ష్మి సోషల్ మీడియాలో మంచి యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా తనకి సంబందించిన ఫోటోలని, అప్డేట్స్ ని ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేస్తూ ఉంటుంది. చంద్రముఖి 2.. ఈమెకు చాలా అవసరం! ఇన్ స్టాగ్రామ్ లో ఈమెకి 3.1 మిలియన్ ఫాలోవర్స్ ఉన్నారు. దీంతో ఆమె ఎలాంటి ఫోటో షేర్ చేసిన క్షణాల్లో వైరల్ అయిపోతుంది.

తాజాగా ఐశ్వర్య లక్ష్మి వైట్ కలర్ కాస్ట్యూమ్స్ లో హాట్ ఫోటోలని ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేసింది. ఇప్పుడు ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. వీటిని రెండు లక్షలకి పైగా నెటిజన్లు లైక్ చేయడం విశేషం. ఈ లుక్ లో ధవళ వస్త్రాలు ధరించిన దేవకన్యలా ఐశ్వర్య లక్ష్మి ఉండటం విశేషం. ఈ మధ్యకాలంలో గ్లామర్ పరంగా కూడా ఆమె హద్దులు చెరిపేసింది.రెగ్యులర్ గా డిఫరెంట్ కాస్ట్యూమ్స్ సోషల్ మీడియాలో సందడి చేస్తోంది. తనని తాను షోకేస్ చేసుకునే ప్రయత్నం చేస్తోంది. ఈ ఫోటోలకి విపరీతమైన రెస్పాన్స్ వస్తోంది. తెలుగులో సక్సెస్ కావడానికి ఐశ్వర్య లక్ష్మి వెయిట్ చేస్తోంది. సరైన బ్రేక్ ఇచ్చే కమర్షియల్ మూవీ చేయాలని చూస్తోంది. మరి అలాంటి ఆఫర్ ఎప్పుడు వస్తుందనేది చూడాలి. తెలుగులో ఛాన్స్ లు రాకపోయిన తమిళ, మలయాళీ భాషలలో మాత్రం ఐశ్వర్య లక్ష్మికి ఆఫర్స్ మెండుగానే వస్తున్నాయి.

# పికాసో చిత్రమా.. ఎల్లోరా శిల్పమా

బాలీవుడ్ సంచలనం దిశా పటానీ తన ఆకర్షణీయమైన ఫ్యాషన్ షోలతో తరచుగా హెడ్ లైన్స్ లోకొస్తోంది. ఈ బ్యూటీ బోల్డ్ లుక్స్ ప్రతిసారీ హాట్ టాపిక్ గా మారుతుంటాయి. కొన్నిసార్లు మోదం కొన్ని సార్లు ఖేదం ఎదురవ్వక తప్పదు. దిశా ఇప్పుడు మరోసారి రెచ్చగొట్టే లుక్ తో కుర్రకారు గుండెల్ని చిద్రం చేసింది. తాజాగా వైట్ టాప్ లో ఎద అందాలను రివీల్ చేసి మత్తెక్కించింది. దిశా పటానీ వైట్ అండ్ వైట్ ఫ్రాక్ లో అందంగా కనిపించింది. ఇక వైట్ లుక్ కి మ్యాచింగ్ గా రెడ్ లిప్స్ తో మతులు చెడగొట్టింది. దిశా సమ్మోహన రూపం నిజానికి కుర్రకారు కంటికి కునుకుపట్టనివ్వని ట్రీట్ అంటే అతిశయోక్తి కాదు. సీకే బ్యూటీగా దిశా నిరంతరం అందాల ఎలివేషన్ లో సంచలనంగా మారుతోంది. ఇంతలోనే ఈ కొత్త లుక్ అభిమానులకు కిక్కిస్తోంది. చంద్రముఖి 2.. ఈమెకు చాలా అవసరం! ఇక దిశా ఎంత చెలరేగితే అంతగా ఆన్ లైన్ లో క్లిక్ లు హోరెత్తుతుంటాయి. కానీ కొన్ని ప్రతికూలతలు కూడా ఎదుర్కొంటోంది. ఇటీవల ఆన్‌లైన్ లో దిశాపై విమర్శలతో విరుచుకుపడుతున్నారు. మొన్నటికి మొన్న అంబానీ కుటుంబం సంపన్నమైన యాంటిలియా నివాసంలో జరిగిన భారీ గణేష్ చతుర్థి వేడుకకు హాజరైన దిశా తన ఫ్యాషన్ సెన్స్ తో హెడ్ లైన్స్ లోకొచ్చింది. ఈ బ్యూటీ దేవుని వేడుకలకు క్లీవేజ్ షో చేస్తూ బోల్డ్ గా కనిపించిందని విమర్శలు వెల్లువెత్తాయి. క్లీవేజ్-రివీలింగ్ బ్లౌజ్ ధరించినందుకు దిశా పటానీ దారుణంగా ట్రోలింగుకి గురైంది.సాంప్రదాయేతర చీరలో తన చక్కటి టోన్డ్ ఫిజిక్‌ని ప్రదర్శించింది దిశా. ఈ లుక్ నెటిజన్ల నుండి విమర్శలకు దారితీసింది. క్లాస్సీ చీరను కూడా రెచ్చగొట్టేలా చేయడంలో దిశాకు ప్రత్యేకమైన ప్రతిభ ఉంది! అంటూ కొందరు విమర్శించారు. ఈ అమ్మడు మన సంస్కృతిని మరిచిపోయిందా? విదేశీయులు కనీసం మన సంప్రదాయాలను గౌరవిస్తారు.. తగిన దుస్తులు ధరిస్తారు.. అంటూ ఒక నెటిజన్ విమర్శించారు. శ్రీలీలపై కామెంట్.. రామ్ పొగిడినట్టా లేక..! ఏప్రిల్ 2023లో %చీహీాజజ% ఈవెంట్‌కు రివీలింగ్ దుస్తుల్లో ప్రవేశించగా దిశా అప్పుడు కూడా ఇలానే తీవ్ర విమర్శలను ఎదుర్కొంది. ఆ ఈవెంట్‌లో దిశా స్ట్రాప్‌లెస్ ట్యూబ్ టాప్, మెరిసే చీరలో తన మిడ్‌రిఫ్ ఫిగర్‌ను చూపిస్తూ అబ్బురపరిచింది. దిశా టూ హాట్ లుక్ యూత్ లో వైరల్ అయింది. కానీ దీనిని అసందర్భపు ఫ్యాషన్ సెన్స్ అంటూ విమర్శించారు. ఇక ఈ విమర్శలను లెక్క చేయక దిశా ఎప్పటిలానే నిరంతర ఫోటోషూట్లతో చెలరేగుతోంది. %ూశ్రీంశీ =ఝుం% – 'దేవర' కోసం కర్ణాటక నుంచి ఇసుక బండరాళ్లు! బాలీవుడ్‌లో దిశా పటానీ ప్రయాణం %మీా% ధోని: ది అన్‌టోల్డ్ స్టోరీ చిత్రంతో మొదలైంది. ఇందులో ప్రియాంక అనే పాత్రలో నటించింది. ఈ పాత్ర తనకు మంచి పేరు తెచ్చింది. మలంగ్ –బాఘీ 2 వంటి విజయవంతమైన చిత్రాలలోను నటించింది. ఇటీవలి ప్రాజెక్ట్ అర్జున్ కపూర్ –జాన్ అబ్రహంతో కలిసి 'ఏక్ విలన్ రిటర్న్స్' మంచి పేరు తెచ్చింది. సిద్ధార్థ్ మల్హోత్రాతో కలిసి నటించిన కరణ్ జోహార్ చిత్రం 'యోధ' విడుదలకు సిద్ధమవుతోంది. తమిళ చిత్రం సూర్య 42 లో తమిళ నటుడు సూర్య సరసన దిశా నటిస్తోంది. మరో వైపు ప్రభాస్ – కేజీఎఫ్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్ క్రేజీ మూవీ సలార్ లోను దిశా నటిస్తోంది.



# క్లీవేజ్ షో.. నడుము నాభి అందాలతో పిచ్చెక్కిస్తోంది

జన్నత్' సినిమాతో దశాబ్ద కాలం క్రితం బాలీవుడ్లో అడుగు పెట్టిన ఈశా గుప్త అందాల ఆరబోత కంటిన్యూ చేస్తూనే ఉంది. ఈ పదేళ్లలో ఆమె చేసిన సినిమాలతో వచ్చిన గుర్తింపు కంటే సోషల్ మీడియాలో షేర్ చేసిన హాట్ ఫోటో షూట్స్ కారణంగా దక్కిన పాపులారిటీ ఎక్కువ అనడంలో ఎలాంటి సందేహం లేదు. సాధారణంగా హీరోయిన్స్ ఎక్కువగా అందాలు చూపిస్తే అంటే స్కిన్ షో చేస్తే వల్గర్ గా కనిపిస్తారు. కానీ ఈశా గుప్తా మాత్రం మరింత అందంగా కనిపిస్తుంది అనడంలో సందేహం లేదు. సోషల్ మీడియాలో ఆమె ఫోటోలు ఎప్పటికప్పుడు వైరల్ అవుతూనే ఉంటాయి. పిక్ టాక్ : నమ్రత మేడం ఇంకా మిస్ ఇండియానే..! తాజాగా మరో సారి ఈషా గుప్తా అందాల ఆరబోత ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈసారి అంతకు మించి అన్నట్లుగా క్లీవేజ్ షో చేసిన ఈ అమ్మడు నడుము నాభి అందాలను చూపిస్తూ కవ్విస్తోంది. ఈ రేంజ్ అందాల ఆరబోత చేస్తే ఎంతటి వారైనా జావా కారిపోవాల్సిందే అన్నట్లుగా నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఆ నడుము అందాన్ని చూస్తుంటే చూపు తిప్పాలనిపించడం లేదని కొందరు కామెంట్ చేస్తూ ఉంటే మరి కొందరు క్లీవేజ్ షో తో హీట్ పుట్టించి సెగలు రేపుతోందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. చేతిలో వైన్ గ్లాస్ తో లహరి థైస్ షో మొత్తానికి అందాల నిధి ఈషా గుప్తా అందాల ఆరబోతకి మరో సారి సోషల్ మీడియా ఫీదా అవుతోంది. ఇంత అందంగా ఉంది కనుకనే బాలీవుడ్ లో అడుగు పెట్టి 10 ఏళ్లు అవుతున్నా ఇంకా ఆఫర్లు వస్తున్నాయి అంటూ మీడియా సర్కిల్స్ లో టాక్ వినిపిస్తుంది. ముందు ముందు ఈ ముద్దుగుమ్మ సౌత్ లో కూడా నటించాలని కొందరు కోరుకుంటున్నారు. గతంలో 'వీడు ఎవడు' అనే సినిమాలో ఈ ముద్దుగుమ్మ నటించి తెలుగు ప్రేక్షకులకు చేరువైన విషయం తెలిసిందే మళ్లీ ఎప్పటికీ తెలుగులో ఈమె నటిస్తుందో చూడాలి.





# మూత్రపిండం.. మధుమేహ గండం!

## - డయాబెటిక్ కిడ్నీ డిసీజ్



మధుమేహం.. ప్రధానంగా జీవనశైలి వ్యాధి. అన్ని వయసుల వారిలోనూ డయాబెటిస్ కేసులు పెరుగుతున్నాయి. ప్రపంచంలోనిమధుమేహ రోగులలో 17 శాతం మన దగ్గరే ఉన్నారు. కాబట్టే,భారత్ 'ప్రపంచ మధుమేహ రాజధాని'గా మారిపోయింది. ఇండియన్ క్రానిక్ కిడ్నీ డిసీజ్ (ఐసీకేడీ) తాజా అధ్యయనం ప్రకారం..క్రానిక్ కిడ్నీ వ్యాధి (సీకేడీ)కి ప్రధాన కారణం డయాబెటిక్ కిడ్నీ డిసీజ్.దీర్ఘకాలిక మూత్రపిండాల (కిడ్నీ) వ్యాధి కేసులలో డయాబెటిక్ కిడ్నీ డిసీజ్ వాటా 24.9 శాతం. దీన్నే 'డయాబెటిక్ నెఫ్రోపతి' అనీ అంటారు. ఈ సమస్యతో బాధపడుతున్న రోగులు మూత్రంలో ప్రొటీన్లను కోల్పోతారు. సత్వరమే చికిత్స అందకపోతే కిడ్నీలు విఫలమయ్యే ప్రమాదం ఉంది.వివిధ ఆరోగ్య సమస్యల వల్ల పాడైపోయిన మూత్రపిండాలు.. సమర్థంగా రక్తాన్ని వడ బోయలేని పరిస్థితే 'క్రానిక్ కిడ్నీ డిసీజ్'. దీనివల్ల శరీరంలోని ద్రవాలు (ఫ్లూయిడ్స్), రక్తంలోని వ్యర్థాలు బయటికి వెళ్లలేవు. ఒంట్లోనే పేరుకుపోతాయి. ఈ పరిస్థితి మరిన్ని ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ప్రత్యేకించి మధుమేహ రోగుల్లో కిడ్నీల పనితీరు మందగించడాన్ని 'డయాబెటిక్ కిడ్నీ డిసీజ్'గా పేర్కొంటారు. రక్తంలో నియంత్రించలేనంతగా చక్కెర స్థాయులు (హైపర్‌గ్లైసీమియా) ఉన్నవారిలో, అధిక రక్తపోటు (హైపర్‌టెన్షన్) పీడితుల్లో, ధూమపాన ప్రియుల్లో, అధిక కొలెస్ట్రాల్‌తో ఇబ్బంది పడుతున్నవారిలో, ఊబకాయులలో, డయాబెటిస్-కిడ్నీ వ్యాధులు వారసత్వం ఉన్న మధుమేహ రోగులలో.. ఈ ముప్పు ఎక్కువ. కాకపోతే, తొలిదశలో ఎలాంటి లక్షణాలూ బయటపడవు. అంతా సాధారణంగానే అనిపిస్తుంది. వ్యాధి ముదురుతున్న సమయంలో.. ఆకలి మందగించడం, వికారం, వాంతులు, ఎంతకూ తగ్గని దురద, అలసట ఇబ్బంది పెడతాయి.రక్తపోటు (బీపీ) నియంత్రణ అసాధ్యం అవుతుంది. ప్రొటీన్లను కోల్పోతూ ఉండటం వల్ల నురగలా వచ్చే మూత్రంబీ పాదాలు, మడమలు, చేతులు, కండ్లు తదితర భాగాల్లో వాపుబీ రక్తంలో చక్కెర స్థాయి వేగంగా పడి పోవడం (హైపోగ్లైసీమియా), శ్వాస మంద కొడిగా సాగడం.. రుగ్మత ప్రధాన లక్షణాలు. ఎప్పుడో కానీ డయాబెటిక్ కిడ్నీ డిసీజ్ చిక్కులు బయటపడవు. క్రమంగా శరీర కణజాలంలో ద్రవాలు నిండిపోవడం (ఫ్లూయిడ్ రిటెన్షన్), రక్తంలో పొటాషియం పెరగడం (హైపర్‌కెలీమియా), గుండె, మెదడు, కండ్లు, కాళ్లకు సంబంధించిన రక్త నాళాలు దెబ్బతినడం.. మొదలవుతుంది. ఈ ప్రభావాల మూలంగా గుండెపోటు, పక్షవాతం, చూపు తగ్గడం, పాదాల్లో అల్సర్లు లాంటి సమస్యలు తలెత్తుతాయి. రక్తంలో హిమోగ్లోబిన్ పడిపోతుంది, ఎముకలు బలహీనపడతాయి. కిడ్నీలు తీవ్రంగా దెబ్బతింటాయి. డయాలసిస్ లేదా కిడ్నీ మార్పిడి తప్పనిసరి అవుతుంది.

**తొలిదశలోనే గుర్తిస్తే..** మధుమేహ సమస్యను తొలిదశలోనే గుర్తించి, తగిన చికిత్స తీసుకోవడమే డయాబెటిస్ కిడ్నీ డిసీజ్ నివారణకు ఏకైక మార్గం. సమస్య తీవ్రత తెలుసుకోవడానికి మూడు పరీక్షలు అందుబాటులో ఉన్నాయి.

1. సీరం క్రియాటినైన్ రక్త పరీక్ష/ ఎస్టిమేటెడ్ గ్లోమెర్యులార్ ఫిల్ట్రేషన్ రేట్ (ఈజీఎఫ్ఆర్).
2. ప్రొటీన్లు, రక్తకణాలు మూత్రం నుంచి బయటికి వెళ్తున్నాయనేది నిర్ధారించేందుకు మూత్రపరీక్ష.
3. కిడ్నీల పరిమాణం, ఇతర అంశాలు తెలుసుకోవడానికి అల్ట్రాసౌండ్ ఇమేజింగ్.

డయాబెటిక్ కిడ్నీ డిసీజ్ ముప్పు ఉన్నవాళ్లు మూడు నుంచి ఆరు నెలలకు ఒకసారి షుగర్, కిడ్నీ పరీక్షలు చేయించుకోవాలి. డయాబెటిస్ లేనివాళ్లయితే.. కిడ్నీల్లో సమస్యల నిర్ధారణకు ఏడాదికోసారి పరీక్షలు చేయించుకుంటే సరిపోతుంది. వీటితోపాటు రక్తపోటును అదుపులో ఉంచుకోవాలి. ప్రతినెలా బీపీ పరీక్షలు తప్పనిసరి. అధిక రక్తపోటు ఉన్నట్టయితే తగిన చికిత్స తీసుకోవాలి. కిడ్నీ డాక్టర్లు, జనరల్ ఫిజీషియన్ల సిఫారసు లేకుండా పెయిన్ కిల్లర్లు, మందుల దుకాణాల్లో నేరుగా అమ్మే (ఓవర్ ద కౌంటర్) మాత్రలు వేసుకోవద్దు. ఆరోగ్యకరమైన బరువు ఉండేలా చూసుకోవాలి. తక్షణం ధూమపానం మానేయాలి. ఈ అలవాటు కిడ్నీలకు తీవ్ర హానిచేస్తుంది. అప్పటికే శరీరంలో ఏవైనా సమస్యలు ఉంటే మరింత చేటు కలిగిస్తుంది. ఉప్పు వాడకం తగ్గించుకోవాలి.ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) రోజుకు 5 గ్రాముల కంటే తక్కువ ఉప్పు తీసుకోవాలని సూచించింది. కానీ భారతదేశంలో కనీసం 10 నుంచి 12 గ్రాముల ఉప్పు వాడుతున్నారని అంచనా. ఊరగాయలు, బిర్యానీలు, వీధుల్లో అమ్మే చిరుతిండ్లు, శీతలీకరించిన ఆహారాల వల్ల ఉప్పు పరిమాణం ఇంకా పెరుగుతున్నది. ఉప్పును పరిమితం చేయగలిగితే.. డయాబెటిక్ కిడ్నీ డిసీజ్ బాధితుల్లో శరీరంలో ఫ్లూయిడ్ రిటెన్షన్ సమస్య ఏర్పడకుండా చూడవచ్చు. దీంతో వ్యాధి మరింత తీవ్రం కాకుండా ఉంటుంది. రక్తపోటు అదుపులో ఉంటుంది. కిడ్నీల్లో రాళ్లు ఏర్పడటాన్ని అడ్డుకుంటుంది. మూత్రనాళ ఇన్ఫెక్షన్లను నివారిస్తుంది. ఉప్పు ఎక్కువగా తీసుకునే డయాబెటిక్ రోగుల్లో యూరిక్ ఆమ్లం రాళ్లు ఏర్పడే ముప్పు ఎక్కువ. పైగా మూత్రనాళ ఇన్ఫెక్షన్ బారినపడే ప్రమాదమూ ఉంది. దీంతో కిడ్నీల మీద భారం పెరుగుతుంది.

**చికిత్స ఇలా..** డయాబెటిక్ కిడ్నీ డిసీజ్.. రోజురోజుకూ తీవ్రమయ్యే వ్యాధి. వివిధ చికిత్సలు వ్యాధి తీవ్రతను తగ్గిస్తాయి. దాంతోపాటు చక్కెర స్థాయులను అదుపులో ఉంచుతాయి. ప్రత్యేకించి, యాంజియోటెన్సిన్ రిసెప్టర్ బ్లాకర్స్ (ఏఆర్‌బీస్), ఏసీఈ ఇన్హిబిటర్స్ లాంటి ఔషధాలతో చికిత్స చేయించుకోవాలి. ఇవి మూత్రంలో ప్రొటీన్లు వెళ్లిపోవడాన్ని నివారిస్తాయి. రక్త పోటును అదుపులో ఉంచుతాయి. ఇంకా, ఎస్‌జీఎల్‌టీ2 ఇన్హిబిటర్స్ లాంటి ప్రొటీన్ల నష్టాన్ని తగ్గించే కొత్త ఔషధాలను కూడా శాస్త్రవేత్తలు కనుగొన్నారు. ఇటీవలే విడుదల చేసిన ఫినెరెనాన్ అనే ఔషధం కూడా మూత్రం ద్వారా ప్రొటీన్లు నష్టపోకుండా నిరోధిస్తుందని నిర్ధారణ అయ్యింది. కాబట్టి, భయపడాల్సిన పన్లేదు.

# ఆ లక్షణాలు ఉంటే..

మా పాప వయసు ఆరేండ్లు. ఏడాదికాలంగా తరచూ పొట్టలో నొప్పి అంటూ ఏడుస్తుంది. కాసేపటికే తగ్గిపోయిందని చెబుతుంది. పిల్లల డాక్టర్లను సంప్రదించాం. పొట్ట స్కాన్ కూడా చేయించాం. ఎలాంటి సమస్యాలేదని నిర్ధారించారు. ఇది ప్రమాదకరమా? బడి వయసు పిల్లల్లో పొట్టనొప్పి సాధారణమే. చాలాసార్లు ఎలాంటి కారణమూ ఉండకపోవచ్చు. పేగుల్లో చలనం వల్ల నొప్పిగా అనిపించవచ్చు. అదీ కాసేపే. ఆ ఒక్కటీ తప్పించి ఏ ఇబ్బందీ ఉండదు. ఇలాంటి సందర్భాల్లో తల్లిదండ్రులుగా మనం.. పిల్లల దినచర్యను గమనించాలి. మలబద్ధకం ఉందేమో తెలుసుకోవాలి. మల విసర్జన సాఫీగా జరుగుతున్నదా లేదా అనేది కనుక్కోవాలి. అజీర్తి లక్షణాలు ఉంటే ఆహారంలో మసాలాలు తగ్గించాలి.పోషకాహారం ఇవ్వాలి. బయటి తిండి దూరం పెట్టాలి. ప్రత్యేకించి అమ్మాయిల్లో యూరిన్ ఇన్ఫెక్షన్ కూడా పొట్టనొప్పికి ఓ కారణమే. అదే సమయంలో బిడ్డ పెరుగుదల ఎలా ఉందన్నదీ విశ్లేషించుకోవాలి. అన్నీ సాధారణంగా ఉంటే ఆందోళన అవసరం లేదు. ముందు జాగ్రత్తగా నిపుణుల సిఫారసుతో కొన్ని పరీక్షలు చేయిస్తే సరిపోతుంది. బరువు తగ్గిపోవడం, ఆకలి మందగించడం, రక్తహీనత, కామెర్లు, కీళ్లనొప్పులు, మూత్రంలో మంట, దీర్ఘకాలిక విరేచనాలు, మలంలో రక్తం.. తదితర లక్షణాలు ఉంటే మాత్రం వెంటనే నిపుణులను సంప్రదించాలి.

# ఎనిమిదేండ్లకే కళ్లజోడా?



మా బాబు వయసు ఎనిమిదేండ్లు. తరచూ కండ్లలో నీళ్లు కారుతూ ఉంటాయి. కళ్లు రుద్దుకుంటాడు. కంటి పరీక్షలు కూడా చేయించాం. ఎలాంటి సమస్యలూ లేవని చెప్పారు. కళ్లజోడు వాడమంటున్నారు. కొవిడ్ సమయం నుంచీ మా వాడికి కంప్యూటర్ బాగా అలవాటైంది. సెల్‌ఫోన్ కూడా ఉపయోగిస్తాడు.ఈ వ్యసనంతో కంటి సమస్యకు సంబంధం ఉందా? పరిష్కారం చెప్పగలరు. మీరు ఒకసారి పీడియాట్రిక్ ఆప్తమాలజిస్ట్‌ను సంప్రదించడం ఉత్తమం. వైద్యుడి సలహా ప్రకారం.. అవసరమైతే కళ్లజోడు వాడండి. నిజమే, కొవిడ్ లాక్‌డౌన్ చాలా జీవితాలను మార్చేసింది. మన అలవాట్లు, అభిరుచులలోనూ చాలా తేడాలు వచ్చాయి. ముఖ్యంగా కంటికి విపరీతమైన శ్రమ పెరిగింది. ఫలితంగా నేత్ర వ్యవస్థపై ఒత్తిడి అధికమైంది. మీ బిడ్డకు తలనొప్పి, తలనొప్పితో పాటు వాంతులు కావడం తదితర సమస్యలు ఏమైనా ఉన్నాయా? ఉంటే ఆ విషయం వైద్యులతో చెప్పండి. మరిన్ని పరీక్షల ద్వారా సమస్య మూలాలను నిర్ధారిస్తారు. డిజిటల్ డివైజెస్ ఎంత ఎక్కువ వాడితే అంత ప్రమాదకరం. కాకపోతే ఈ ఉపకరణాలు చదువులలో అనివార్యం అవుతున్నాయి కాబట్టి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. గంటలకొద్దీఉపయోగించడం మంచిది కాదు. మధ్యలో బ్రేక్ ఇవ్వాలి. ప్రతి ఇరవై నిమిషాల తర్వాత.. ఓ ఇరవై సెకన్ల పాటు కంటికి విశ్రాంతి అవసరం. పిల్లల కోసం ఇ-బుక్స్ స్థానంలో సాధారణ పుస్తకాలు ఎంచుకోవచ్చు. తెర పెద్దగా ఉన్న పరికరాలు కండ్లకు ఎక్కువ శ్రమ కలిగించవు. ట్యాబ్‌లు, సెల్‌ఫోన్‌లకు అతుక్కుని కూర్చోవడం, అలా కూర్చున్నప్పుడు ఏదో ఓ జంక్ ఫుడ్ తినేయడం వల్ల.. ఊబకాయం వచ్చే ప్రమాదం ఉంది. ఇ-గేమ్స్ పుణ్యమాని మైదానంలో ఆడుకునే అలవాటు తగ్గి పోయింది. పిల్లల్లో ప్రవర్తనకు సంబంధించిన సమస్యలు కూడా కనిపిస్తున్నాయి. ఎలక్ట్రానిక్ తెరలే ప్రపంచం అనుకుంటున్న పిల్లలకు.. పుస్తకాలు, సంగీతం, మైదాన క్రీడలు మొదలైన ఉత్తమాభిరుచులను పరిచయం చేయడం ద్వారా.. గ్యాడ్జెట్స్ వాడకం వ్యసనం స్థాయికి వెళ్లకుండా అడ్డుకోవచ్చు.

# మీ పిల్లలు బరువు పెరగట్లేదా? ఇవి తినిపించండి

చాలామంది పిల్లలు భోజనం సరిగా తినరు. తినుబండారాలనే ఎక్కువగా ఇష్టపడుతుంటారు. దీంతో బరువు పెరగకపోగా సన్నగా తయారవుతారు. ఇంకొందరు పిల్లలేమో ఎంత తిన్నా బరువు పెరగనే పెరగరు. ఏం తింటే బరువు పెరుగుతారో చూడండి. చాలామంది పిల్లలు భోజనం సరిగా తినరు. తినుబండారాలనే ఎక్కువగా ఇష్టపడుతుంటారు. దీంతో బరువు పెరగకపోగా సన్నగా తయారవుతారు. ఇంకొందరు పిల్లలేమో ఎంత తిన్నా బరువు పెరగనే పెరగరు. ఏం తింటే బరువు పెరుగుతారో చూడండి.బక్కగా ఉండే పిల్లలకు భోజనం, స్నాక్స్ అంటూ రోజుకి నాలుగు సార్లు తినేలా చూడండి. అదే సమయంలో ఆ ఆహారం వారికి నచ్చేలా సులువుగా తినగలిగేదిగా ఉండాలి. బక్కగా ఉండే పిల్లలకు భోజనం, స్నాక్స్ అంటూ రోజుకి నాలుగు సార్లు తినేలా చూడండి. అదే సమయంలో ఆ ఆహారం వారికి నచ్చేలా సులువుగా తినగలిగేదిగా ఉండాలి. ఉడికించిన కోడిగుడ్డు, పండ్లతో చేసిన మిల్క్‌షేక్‌లు బరువు పెరిగేందుకు తోడ్పడతాయి. కోడిగుడ్డుతో చేసిన పదార్థాలు పొద్దున్నే అల్పాహారంగా ఇస్తే పిల్లలకు మాంసకృత్తులతో పాటు శక్తి కూడా లభిస్తుంది.ఉడికించిన కోడిగుడ్డు, పండ్లతో చేసిన మిల్క్‌షేక్‌లు బరువు పెరిగేందుకు తోడ్పడతాయి. కోడిగుడ్డుతో చేసిన పదార్థాలు పొద్దున్నే అల్పాహారంగా ఇస్తే పిల్లలకు మాంసకృత్తులతో పాటు శక్తి కూడా లభిస్తుంది.జావ ఇస్తున్నప్పుడు దానిపై పండ్ల ముక్కలు, ఎండుద్రాక్ష ఎక్కువ మోతాదులో వేసి పిల్లలకు ఇవ్వాలి. పీనట్ బటర్,



వేయించిన పల్లీలు పిల్లలకు మంచి శక్తినిస్తాయి. జావ ఇస్తున్నప్పుడు దానిపై పండ్ల ముక్కలు, ఎండుద్రాక్ష ఎక్కువ మోతాదులో వేసి పిల్లలకు ఇవ్వాలి. పీనట్ బటర్, వేయించిన పల్లీలు పిల్లలకు మంచి శక్తినిస్తాయి.ఉడికించిన ఆలుగడ్డను నేరుగా కాకుండా ముద్దలా చేసి పాలు, ఛీజ్ కలిపి తినాలి. భోజనం తర్వాత పాలతో చేసిన పదార్థం, పండ్లతో చేసిన క్లస్టర్డ్, అరటిపండుతో చేసిన పదార్థాలను పెట్టడం తప్పనిసరి. ఈ విధంగా తింటే బక్కగా ఉండే పిల్లలు క్రమంగా బరువు పెరుగుతారు. ఉడికించిన ఆలుగడ్డను నేరుగా కాకుండా ముద్దలా చేసి పాలు, ఛీజ్ కలిపి తినాలి. భోజనం తర్వాత పాలతో చేసిన పదార్థం, పండ్లతో చేసిన క్లస్టర్డ్, అరటిపండుతో చేసిన పదార్థాలను పెట్టడం తప్పనిసరి. ఈ విధంగా తింటే బక్కగా ఉండే పిల్లలు క్రమంగా బరువు పెరుగుతారు. పాలు, పెరుగు కలిపిన అన్నం తింటే బరువు పెరగడానికి దోహదపడతాయి. పాలు, పెరుగు కలిపిన అన్నం తింటే బరువు పెరగడానికి దోహదపడతాయి. చిరుతిండ్లతో ఆకలి నశించే అవకాశం ఉంటుంది. ఎక్కువ శాతం పండ్లు , పండ్ల రసాలు ఇవ్వడం మంచిది. ఇడ్లీలు, మినుప లడ్డూలు తినిపించడం వల్ల కూడా పిల్లలు బరువు పెరిగే అవకాశం ఉంటుంది.చిరుతిండ్లతో ఆకలి నశించే అవకాశం ఉంటుంది. ఎక్కువ శాతం పండ్లు , పండ్ల రసాలు ఇవ్వడం మంచిది. ఇడ్లీలు, మినుప లడ్డూలు తినిపించడం వల్ల కూడా పిల్లలు బరువు పెరిగే అవకాశం ఉంటుంది.

# చన్నీళ్లతో స్నానం చేస్తే మంచిదా? వేడి నీటితోనా?



కాలమేదైనా కొందరు చల్లని నీళ్లతో, మరికొందరు వేడి నీళ్లతో స్నానం చేస్తుంటారు. కానీ వాటి వల్ల ఎలాంటి ప్రయోజనాలుంటాయో చాలామందికి తెలియదు. చల్లని నీటితో స్నానం వల్ల దీర్ఘకాలికంగా లాభం లేదా నష్టం చేకూర్చే అంశాలేంటో చూద్దాం..కాలమేదైనా కొందరు చల్లని నీళ్లతో, మరికొందరు వేడి నీళ్లతో స్నానం చేస్తుంటారు. కానీ వాటి వల్ల ఎలాంటి ప్రయోజనాలుంటాయో చాలామందికి తెలియదు. చల్లని నీటితో స్నానం వల్ల దీర్ఘకాలికంగా లాభం లేదా నష్టం చేకూర్చే అంశాలేంటో చూద్దాం.చాలామంది చల్లని నీళ్లు తాగినా, చల్లటి నీటితో స్నానం చేసినా జలుబు, దగ్గు వస్తుందని భయపడుతుంటారు. కానీ ఇది నిజం కాదు. చన్నీటితో స్నానం చేస్తే నెల రోజుల్లో బరువు తగ్గుతారని వైద్య నిపుణులు చెబుతున్నారు. చన్నీటితో స్నానం చేస్తే రక్తప్రసరణ కూడా మెరుగుపడుతుంది.చాలామంది చల్లని నీళ్లు తాగినా, చల్లటి నీటితో స్నానం చేసినా జలుబు, దగ్గు వస్తుందని భయపడుతుంటారు. కానీ ఇది నిజం కాదు. చన్నీటితో స్నానం చేస్తే నెల రోజుల్లో బరువు తగ్గుతారని వైద్య నిపుణులు చెబుతున్నారు. చన్నీటితో స్నానం చేస్తే రక్తప్రసరణ కూడా మెరుగుపడుతుంది. చన్నీళ్లు శరీరానికి తగిలినప్పుడు రక్తప్రసరణ పెరిగి గుండె ఆరోగ్యంగా ఉండేలా చూస్తుంది. ముఖ్యంగా శరీరంలో అనారోగ్యాలతో పోరాడే తెల్ల రక్తకణాల వృద్ధికి చన్నీళ్లు దోహదపడతాయి. రోగ నిరోధక శక్తి మెరుగుపడటానికి కూడా చన్నీళ్ల స్నానం ఉపయోగపడుతుంది. చన్నీళ్లు శరీరానికి తగిలినప్పుడు రక్తప్రసరణ పెరిగి గుండె ఆరోగ్యంగా ఉండేలా చూస్తుంది. ముఖ్యంగా శరీరంలో అనారోగ్యాలతో పోరాడే తెల్ల రక్తకణాల వృద్ధికి చన్నీళ్లు దోహదపడతాయి. రోగ నిరోధక శక్తి మెరుగుపడటానికి కూడా చన్నీళ్ల స్నానం ఉపయోగపడుతుంది.

శరీరానికి అలసట, మనసుకు ఒత్తిడిగా ఉన్నప్పుడు చల్లని నీటితో స్నానం చేస్తే మంచి ఉపశమనం ఉంటుంది. ఊపిరితిత్తులు బాగా పనిచేయడానికి కూడా చన్నీటి స్నానం ఎంతో ఉపయోగపడుతుంది. కాలాలకు అతీతంగా చన్నీటి స్నానం చేస్తే మంచిది.శరీరానికి అలసట, మనసుకు ఒత్తిడిగా ఉన్నప్పుడు చల్లని నీటితో స్నానం చేస్తే మంచి ఉపశమనం ఉంటుంది. ఊపిరితిత్తులు బాగా పనిచేయడానికి కూడా చన్నీటి స్నానం ఎంతో ఉపయోగపడుతుంది. కాలాలకు అతీతంగా చన్నీటి స్నానం చేస్తే మంచిది.

చలికాలంలో సైతం చల్లని నీటితో స్నానం చేయడం మంచిది. శరీర దృఢత్వానికి కూడా చన్నీళ్ల స్నానం ఉపయోగపడుతుంది. చర్మ సంరక్షణకు కూడా చన్నీళ్లు ఎంతగానో ఉపయోగపడుతాయి. చల్లటి నీళ్లు రక్తప్రసరణను వేగవంతం చేస్తాయి. అందుకని ఒక్కసారిగా వేడిగా ఉన్న శరీరంపై చల్లటి నీళ్లు పోస్తే గుండె పోటు వచ్చే అవకాశం ఉన్నది. కాబట్టి స్నానానికి ఉపక్రమించిన తర్వాత పాదాల దగ్గర నుంచి ప్రారంభించాలి.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
గురువారం 23 అక్టోబర్2025

# పెండింగ్ నిధులు అందక ఇబ్బందుల్లో విద్యార్థులు

**- ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి**

**- ఏ.ఐ.ఎస్.బి. రాష్ట్ర నాయకులు : అతికం రాజశేఖర్ గౌడ్ డిమాండ్**



ఓయూ(ప్రశ్న న్యూస్)ఏ.ఐ.ఎస్.బి. తెలంగాణ రాష్ట్ర నాయకులు అతికం రాజశేఖర్ గౌడ్ నేతృత్వంలో బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణలో రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్‌లను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థులు,విద్యాసంస్థలు ఈ కారణంగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు గుర్తించి, ప్రత్యేక నిర్ణయం తీసుకొని నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. "ప్రభుత్వం ఈ సమస్యను పట్టించుకోకపోవడం బాధాకరం.విద్యార్థుల భవిష్యత్తు కోసం తక్షణమే చర్యలు తీసుకోవాలి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్,వంశీ,రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

# వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

**- అమర పోలీసు వీరుల త్యాగాలు అందరికీ స్ఫూర్తిదాయకం -ఎస్ఐ వెంకట్రాజం**

**- అమరుల త్యాగ ఫలితమే మన స్వేచ్ఛ జీవితం**

**- సర్కిల్ ఇన్స్పెక్టర్ : శ్రీనివాస్**







వేములవాడ (ప్రశ్న న్యూస్)పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే)లో భాగంగా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. చెక్కపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎస్ఐ వెంకట్రాజం మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాలు ప్రతి పౌరుడికి స్ఫూర్తిదాయకమని అన్నారు.అనంతరం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగ ఫలితంగానే మనం స్వేచ్ఛా స్వతంత్రంగా జీవిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని విద్యార్థులను ఆహ్వానించారు. అలాగే సైబర్ నేరాల వలలో పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.పోలీసులు విద్యార్థులకు ఫింగర్ ప్రింట్ డివైస్ వినియోగం, సీసీ కెమెరాల ప్రాముఖ్యత, ట్రాఫిక్ ఎక్విప్మెంట్ ఉపయోగాలు, రోడ్డు నిబంధనలు, అలాగే గంజాయి%-%డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల ప్రమాదాల గురించి వివరించారు. సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,ఎస్సై వెంకట్రాజం,మండల విద్యాధికారి కిషన్, ఉపాధ్యాయులు,పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ మజీద్, హెడ్ కానిస్టేబుల్ బాపు రెడ్డి, కానిస్టేబుల్ శంకర్,సైబర్ క్రైమ్ కానిస్టేబుల్ రాజశేఖర్, అసిస్టెంట్ రైటర్ లహరి ప్రియ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో తండ్రిని చంపిన కొడుకు



మేడ్చల్( ప్రశ్న న్యూస్) మద్యం మత్తులో గొడవపడి తండ్రిని కన్న కొడుకు హత్య చేసిన ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం సిద్దిపేట జిల్లా ములుగు మండలం అచ్చాయిపల్లి గ్రామానికి చెందిన నిజాముద్దీన్ తన కొడుకు షేక్ సాతక్ అతని స్నేహితుడు రాజు తో కలిసి ప్రజయ్ వాటర్ ప్లాంట్ వద్ద మంగళవారం రాత్రి మద్యం సేవించారు. మద్యం మత్తులు లో తండ్రి కొడుకు గొడవ పడ్డారు. దీంతో కొడుకు షేక్ సాతక్ బండ రాయి తో తండ్రిని దారుణంగా కొట్టి హత్య చేశాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కొడుకు తో పాటు స్నేహితుడు రాజు ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

# ఆరు గ్యారంటీలు వర్సెస్ బాకీ కార్డు

## -గెలుపు కోసం కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ వ్యూహాలు




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నామినేషన్ల గడువు (అక్టోబర్ 21) ముగిసింది. నామినేషన్ల ఉపసంహరణకు అక్టోబర్ 24 చివరి తేదీ. నవంబర్ 11న పోలింగ్. దీంతో అన్ని పార్టీలు తమ ప్రచారాన్ని ఉధృతం చేశాయి. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నేతలు డివిజన్ల వారీగా ప్రచారబాట పట్టారు. అయితే ఈ ప్రచార పర్వంలో స్థానిక సమస్యల కన్నా ఇతర రాజకీయ అంశాలపైనే అన్ని పార్టీలు ప్రధానంగా ఫోకస్ చేయడం జరుగుతోంది. అధికార మార్పిడి తర్వాతి రాజకీయాలు, ప్రభుత్వ హామీల అమలు, జాతీయ, రాష్ట్ర స్థాయి అంశాల మీదనే పార్టీలు ఎక్కువ దృష్టి సారిస్తున్నాయి. అయితే ఈ ఉపఎన్నికల్లో ఇప్పటి వరకు ఏ పార్టీ ఏ అంశాలను తమ ప్రధాన ప్రచారాస్త్రాలుగా వాడుతున్నారో ఈ కథనం ద్వారా తెలుసుకుందాం.

**అధికార కాంగ్రెస్ వాడుతున్న ప్రధాన ప్రచారాస్త్రాలు ఇవే**

అధికార పార్టీ కాంగ్రెస్ తరుపున మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక నేతలు ఆరు గ్యారంటీల అమలు, జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామనే ప్రచారాస్త్రాన్ని విరివిగా వాడుతున్నారు. అందులో ముఖ్యమైనవి.

1. అమలవుతున్న ఆరు గ్యారెంటీలు – సంక్షేమ పథకాలు – రాష్ట్రంలో అమలు అవుతున్న ప్రభుత్వ పథకాలను కాంగ్రెస్ పార్టీ విస్తృతంగా ప్రచారం చేస్తోంది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు, రేషన్ కార్డులకు సన్నబియ్యం పంపిణీ, పది లక్షల వరకు ఆరోగ్య శ్రీ పెంపు వంటి పథకాలను ఈ ఉపఎన్నికలో తన ప్రచారాస్త్రాలుగా వాడుతోంది.

2. పదేళ్ల బీఆర్ఎస్ పాలన తీరు – పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణను నిర్లక్ష్యం చేశారని, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని, డబుల్ బెడ్ రూంల పేరు చెప్పి పేదలను మోసం చేశారని కాంగ్రెస్ పార్టీ గులాబీ పార్టీపై ఉపఎన్నికల ప్రచారంలో విమర్శనాస్త్రాలను సంధిస్తోంది.

3. మైనారిటీల మద్దతు – ముస్లిం మైనారిటీల కోసం కాంగ్రెస్ ఎం.ఐ.ఎం పార్టీ మద్దతు సాధించగలిగింది. ఈ ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థులెవరూ పోటీ చేయడం లేదు. అంతే కాకుండా ఆ పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ ఈ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ కు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. ముస్లిం మైనారిటీల కోసం స్మశాన వాటికకు శంకుస్థాపనలు కూడా చేయడం జరిగింది. ఇక క్రైస్తవ పాస్టర్లు, ముఖ్యనేతలతో మంత్రి వివేక్ సమావేశమయి వారి మద్దతుకు ప్రయత్నాలు ప్రారంభించారు. వారికి అవసరమైన క్రైస్తవ స్మశాన వాటికలను ఏర్పాటు చేస్తామని హామీలు గుప్పిస్తున్నారు.

4. బీఆర్ఎస్–బీజేపీ రహస్య ఒప్పందం – ఉపఎన్నికల్లో బీఆర్ఎస్ – బీజేపీలు లోక్ సభలో లోపాయకారిగా సహకరించుకున్నట్లు, ఈ ఉపఎన్నికలలోనూ రెండు పార్టీలు దోస్తీ చేస్తున్నాయని విస్తృతంగా కాంగ్రెస్ ప్రచారం చేస్తోంది. ఈ కుట్ర రాజకీయాలను ఓడించాలని హస్తం నేతలు తమ ప్రచారంలో పిలుపునిస్తున్నారు. బీజేపీ – బీఆర్ఎస్ రహస్య ఒప్పందం కుదుర్చుకున్నాయని పదే పదే చెబుతూ ఈ అంశాన్ని ప్రచారాంశంగా వాడుతున్నారు.

5. ఎస్సీ వర్గీకరణపై హామీ – జూబ్లీ హిల్స్ శాసన సభ నియోజకవర్గంలోని ఎస్సీ ఓటర్లను ఆకట్టుకునేందుకు కాంగ్రెస్ నేతలు ఎస్సీ వర్గీకరణ హామీని ముఖ్య ప్రచారాంశంగా వాడుతున్నారు.

**"కాంగ్రెస్ మోసం – పదేళ్ల బీఆర్ఎస్ అభివృద్ధి" అంటూ బీఆర్ఎస్ నినాదం**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం అంధకారంగా మారిందని బీఆర్ఎస్ ఈ ఉపఎన్నికల్లో ప్రచారం చేస్తోంది. పదేళ్ల బీఆర్ఎస్ అభివృద్ధిని – కాంగ్రెస్ పాలనను పోల్చి చెబుతోంది.

1. కాంగ్రెస్ బకాయి కార్డు – కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ పక్కన పెట్టేసిందని బీఆర్ఎస్ నేతలు విస్తృతంగా ఈ ఎన్నికలో ప్రచారం చేస్తున్నారు. మహిళలకు ₹2,500, ₹500కే గ్యాస్ సిలిండర్, 2 లక్షల రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి హామీల అమలులో పూర్తిగా ఫెయిలయిందని చెబుతున్నారు. కాంగ్రెస్ ఆరు హామీల అమలును ప్రశ్నిస్తూ గులాబీ నేతలు ప్రతీ ఇంటికీ 'కాంగ్రెస్ బకాయి కార్డు' పంపిణీ చేస్తున్నారు.

2. ఉపఎన్నికను 'రెఫరెండం'గా చిత్రించడం – జూబ్లీహిల్స్ శాసన సభకు వచ్చిన ఈ ఉపఎన్నికను రిఫరెండంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెబుతున్నారు. కాంగ్రెస్ పరిపాలన తీరు, ఆ ప్రభుత్వంపై ప్రజలు కోల్పోతున్న విశ్వసనీయతకు ఈ ఉపఎన్నిక రెఫరెండం అని వ్యాఖ్యానించడం జరిగింది. ఇదే అంశాన్ని ఆ పార్టీ నేతలు ప్రజల్లోకి తీసుకెళుతున్నారు. ఈ ఉపఎన్నికలో బీఆర్ఎస్ గెలిస్తేనే కాంగ్రెస్ ప్రభుత్వం భయపడి ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని సూత్రీకరిస్తూ ప్రచారం చేస్తున్నారు.

3. సానుభూతి పవనాలే లక్ష్యంగా – దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణాన్ని, ఆయన బతికున్నప్పుడు చేసిన పనులను బీఆర్ఎస్ నేతలు పదే పదే జూబ్లీహిల్స్ ఓటర్లకు గుర్తు చేస్తున్నారు. ఆయన సతీమణి సునీత కూడా ఆయా వేదికలపై కన్నీళ్లు పెట్టుకోవడంతో ప్రజల్లో కొంత మేర సానుభూతి పెరిగిందని అధికార పక్షమే కాదు, ప్రతిపక్ష నేతలు అభిప్రాయపడుతున్నారు. దీంతో బీఆర్ఎస్ పాలనలో మాగంటి గోపీనాథ్ చేసిన పనులను పదే పదే గుర్తు చేస్తూ సానుభూతి పవనాలు వీచేలా ఈ అంశాలను ప్రధాన ప్రచారాంశాలుగా బీఆర్ఎస్ మలుచుకుంది.

4. బుల్‌డోజర్ పాలన – కాంగ్రెస్ పాలన వచ్చాక జీహెచ్ఎంసీ పరిధిలో బుల్‌డోజర్ పాలన నడుస్తోందని బీఆర్ఎస్ విశేషంగా ప్రచారం చేస్తోంది. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూల్చి వేస్తోందని, ఇది ఆగాలంటే బీఆర్ఎస్ నే గెలిపించాలని గులాబీ నేతలు ప్రచారం చేస్తున్నారు.

5. దళిత బంధు పథకం – ఎస్సీ వర్గీకరణ అంశాన్ని కాంగ్రెస్ ప్రజల్లోకి తీసుకెళ్తుంటే, పోటీగా బీఆర్ఎస్ దళితబంధు పథకాన్ని తన ప్రచారాంశంగా తీసుకుంది. కాంగ్రెస్ అధికారంలోకి రావడం వల్ల దళిత బంధు సాయం ఆగిపోయిందని ఎస్సీ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం బీఆర్ఎస్ పార్టీ చేస్తోంది.

**మోదీ నాయకత్వమే ప్రధాన ప్రచారాంశంగా బీజేపీ**

1. ఒక్క అవకాశం – జూబ్లీ హిల్స్ ఉపఎన్నికలో బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వాలన్నది బీజేపీ ప్రచారాంశమైంది. నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలంటే కమలం పార్టీనే గెలిపించాలని ఆ పార్టీ నేతలు ఎన్నికల ప్రచారంలో ఓటర్లను కోరుతున్నారు. సానుభూతి కాకుండా అభివృద్ధికే ఓటేయాలని పిలుపునిస్తున్నారు.

2. స్థానిక సమస్యల ప్రస్తావన – పదేళ్ల బీఆర్ఎస్ పాలనలోను, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో నియోజకవర్గంలోని సమస్యలు ఏవీ పరిష్కారం కాలేదన్న అంశాన్ని డివిజన్లలో బీజేపీ నేతలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. స్థానిక సమస్యలు పట్టించుకోవడంలో రెండు పార్టీలు విఫలమయ్యాయని ఓటర్లకు వివరించే ప్రయత్నం చేస్తున్నారు. బీజేపీకి ఓటేస్తే నియోజకవర్గ రూపు రేఖలను కేంద్ర ప్రభుత్వ సహకారంతో మారుస్తామని హామీలు ఇస్తున్నారు.

3. మోదీ చరిష్మా – ఆపరేషన్ సింధూర్ విషయంలోను, ట్రంప్ బెదిరింపులకు లొంగకుండా ప్రధాని మోదీ దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నారన్న అంశాన్ని బీజేపీ ముఖ్యమైన ప్రచారాస్త్రంగా వాడుతోంది. చదువుకున్న ఓటర్లకు ఈ విషయాలు చెబుతూ, పాకిస్తాన్ పై ఎన్డీఏ ప్రభుత్వం చేసిన దాడులను సామాన్య ఓటర్లకు వివరిస్తున్నారు. మోదీ లాంటి నాయకుడు దేశానికి అవసరం అని, ఈ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయడం ద్వారా మోదీని బలపర్చాలని కోరుతున్నారు.

4. అవినీతి ఆరోపణలు ప్రధానాస్త్రం – బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు అవినీతిమయ పార్టీలన్న అంశాన్ని ఉపఎన్నికల్లో ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రచారాంశంగా వాడుతున్నారు. కాళేశ్వరం అవినీతి విషయాన్ని బీఆర్ఎస్ ను అడ్డుకునేందుకు బీజేపీ నేతలు వాడుతుంటే, మరి కొందరు మంత్రుల్లో కీచులాటలు, కాంట్రాక్టుల విషయంలో వారి మధ్య గొడవలు అవినీతికి నిదర్శనమని కాంగ్రెస్ పైన విమర్శలు చేస్తున్నారు. అవినీతి పాలన వద్దంటే బీజేపీకే ఓటు వేయాలని కమలం నేతలు ఉపఎన్నికల్లో అవినీతి ఆరోపణలను ప్రధాన అస్త్రంగా ప్రత్యర్థి పార్టీలపై వాడుతున్నారు.

5. ఎస్సీ వర్గీకరణ కార్డు – ఎస్సీ వర్గీకరణ విషయంలో గత ప్రభుత్వం బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీజేపీ ప్రచారం నిర్వహిస్తోంది. మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం వల్లే ఎస్సీ వర్గీకరణ సాధ్యమయిందని ప్రచారం చేస్తూ మాదిగ సామాజిక వర్గ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తోంది.ఇలా మూడు పార్టీలు పోటా పోటీగా పలు అంశాలను తమదైన శైలిలో ప్రచారం చేస్తూ ప్రత్యర్థి పార్టీని దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఏ అంశం ఏ ఓటర్ పై పని చేస్తుందో తెలియదని, అందుకనే వివిధ అంశాలను ప్రజల ముందు పెడుతూ వారిని ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నట్లు మూడు పార్టీలు చెబుతున్నాయి. ఇక రానున్న రోజుల్లో మరిన్ని ప్రచారాస్త్రాలను బయటకు తీసి దూకుడుగా ప్రత్యర్థి పార్టీలకు కళ్లెం వేస్తామని మూడు పార్టీల నేతలు చెబుతున్నారు.

# అర్ధ రాత్రుల్లో వానరాల వీరంగం..!!

**- భయాందోళనలో వాహన దారులు..ప్రజలు**

**- ఇళ్లలోకి చొరబడి వస్తువుల అపహరణ..**

**- కోతుల నియంత్రణలో అధికారుల విఫలం..**







జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) అక్టోబర్ 22 : మండలకేంద్రంలో కోతుల బెడద రోజురోజుకు పెరుగుతోంది. పగలు, రాత్రి అనే తేడాలేకుండా కోతులు గుంపులుగుంపులుగా బయలుదేరి కాలనీలపై విరుచుకుపడుతున్నాయి. ఇళ్లు, దుకాణాలలో తినుబండరాలు, వస్తువులను ఎత్తుకెళ్లడంతో పాటు పండ్లచెట్లను ధ్వంసం చేస్తున్నాయి. ప్రజలపై దాడులకు దిగుతూ గాయపరుస్తున్నాయి. కోతుల భయంతో ప్రజలు ఆందోళన చెందు తున్నారు. కోతుల నియంత్రణ కోసం అధికారులు చర్యలు చేపట్టాలని జూలూరుపాడు మండలప్రజలు డిమాండ్ చేస్తున్నారు..

**– ఇళ్లలోకి చొరబడి వస్తువుల అపహరణ..!**

అడవిలో జీవించాల్సిన కోతులు ఊర్లమీద పడుతున్నాయి. అటవీ ప్రాంతాలు రోజురోజుకు తగ్గి పోవడం వాటికి అడవిలో ఆహారం లభించక గ్రామాల్లోకి చొచ్చుకు వస్తున్నాయి. గుంపులుగుంపులుగా కాలనీల్లో సంచరిస్తూ వీరంగం సృష్టిస్తున్నాయి. ఇళ్లలో తయారు చేసుకున్న భోజనలతోపాటు పప్పు దినుసులు పట్టుకెలుతున్నాయి. కిరణాషాపులు, పండ్ల దుకాణదారులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. షాపులోని వస్తువులకు రక్షణగా జాలీలను ఏర్పాటు చేసుకుంటున్నారు. కోతుల బెడతతో పెంకుటిళ్లలు ధ్వంసం అవుతున్నాయి. అరుబయట ఎండబెట్టిన పప్పు దినుసులు ఇతర ఆహార పదర్థాలను వదలటంలేదు. ఇళ్లలో ఉన్న మామిడి, జామ, బొప్పాయి ఇతర పండ్ల చెట్లు, కూరగాయాల చెట్లను సైతం వదలకుండ ధ్వంసం చేస్తున్నాయి.

**– భయందోళనలో ప్రజలు..!!**

కోతుల బెడద రోజురోజుకు ఎక్కువ కావడంతో మండల వాసులు భయందోళనలకు గురవుతున్నారు. ఇళ్లలో చొరబడి వీరంగం సృష్టిస్తున్న కోతులను తరిమే ప్రయత్నంలో అవి ప్రజలపై దాడులకు దిగుతున్నాయి. కొన్ని సందర్భాలలో కోతి కాటుకు గురై ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయి. దాబాల మీద కోతులు గుంపులుగుంపులుగా చేరి వచ్చిపోయే వారిని బెదిరిస్తూ భయబ్రాంతులకు గురిచేస్తున్నాయి. కోతుల బెడద తీవ్రం కావడంతో కొంతమంది టపాసులు, పెద్ద శబ్ధాలు చేసి వాటిని తరిమి వేస్తున్నారు.

**– నియంత్రణ కోసం చర్యలు చేపట్టాలి..!!**

గ్రామాల్లో కోతుల నియంత్రణ కోసం అధికారులు తగిన చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. కోతులను బంధించి పట్టణం నుంచి దట్టమైన అటవీప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేస్తున్నారు. కోతుల వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కోవల్సివస్తుందని వాటి నియంత్రణ కోసం ప్రత్యేక నిధులు కేటాయించి కోతుల బారినుంచి రక్షణ కల్పించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత అధికారులు దృష్టి సారించి కోతుల బెడద నుంచి విముక్తి కల్పించాలని కోరుతున్నారు.

**– కోతులతో ఇబ్బందులు పడుతున్నాం..!**
**సీహెచ్. ఉషారాణి, జూలూరుపాడు.**

కోతులతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇళ్లలోకి చొరబడి వస్తువులను చిందరవందరగా పడేసి వీరంగం సృష్టిస్తున్నాయి. పప్పుదినుసులు, ఆహార పదర్థాలు, కూరగాయాలు ఎత్తుకెళుతున్నాయి. వీటిని తరిమేందుకు ప్రయత్నిస్తే దాడులకు దిగుతున్నాయి. అధికారులు వెంటనే నియంత్రణ చర్యలు చేట్టాలి.

**– అధికారులు చర్యలు తీసుకోవాలి..!**
**నీలాల ప్రదీప్ కుమార్, వెంగన్న పాలెం..**

కోతుల నియంత్రణకు అధికారులు చర్యలు తీసుకోవాలి. కోతుల బెడద రోజురోజుకు తీవ్రమవుతోంది. కోతులు దాడులకు పాల్పడుతున్నాయి. వెంటనే వాటిని పట్టి అటవీప్రాంతంలో వదిలిపెట్టే చర్యలు చేపట్టాలి.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers".H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588